సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 76 | వెల : 4 | శనివారం 01 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# దేశ ప్రగతి, రక్షణకు నూతన
# ఆవిష్కరణలు అవసరం

**దేశరక్షణలో హైదరాబాద్ కీలకం**
**గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను**
**ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:**దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన
**భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:**మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటిచనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచి వాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

## 6న తెలంగాణ కేబినేట్ భేటి
**పలు కీలక అంశాలపై చర్చ**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:**రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించను న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్య క్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమా వేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణ యాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చిం చనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.

## సొరంగ ప్రమాదంలో
# 8 మంది సజీవ సమాధి

**అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు**
**బురదలో కూరుకు పోయిన వారి శవాలు**
**బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది**



**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి28:** శ్రీశై లం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మి కులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరి ంత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయి నట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృత దేహాల కోసం గాలిస్తున్నారు .ప్రమాద స్థలం లో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకు పోయిన వారి స్థితిని తెలుసుకు నేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగి స్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు.

## మహిళల కోసం
# మినీ ఇండస్ట్రియల్ పార్క్

**ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడ**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:** రాష్ట్రం లోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూ డిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం.

## దేశం కోసం..పేదల కోసం
# పోరాడింది కాంగ్రెస్సే

**పిసిసి సమావేశంలో ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:** టీపీసీసీ సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వంద సంవత్సరాల క్రితం గాంధీ కాంగ్రెస్ అధ్యక్ష పదవి సవీకరించిన రోజు అని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్సే.. దేశాన్ని కాపాడేది కాంగ్రెస్సే అని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని అన్నారు. ఈ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తల త్యాగంతో ఏర్పడిందని.. సామాజిక న్యాయం కోసం, మార్పు కోసం పార్టీ కార్యకర్తలు కష్టపడ్డారని అన్నారు. మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. గ్రామ గ్రామన పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని..ఈ విషయంలో పీసీసీ పకడ్బందీగా కాలెండర్ సిద్ధం చేయాలని మీనాక్షి నటరాజన్ అన్నారు. ప్రతి కార్యకర్త పేద వాడి కోసం పని చేయాలని.. పేదల మొఖంలో నవ్వులు చూడాలని.. అప్పుడే మనం పని చేసినట్టని అన్నారు మీనాక్షి. రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం భారత్ జొడో యాత్ర నిర్వహించి ఒక మైదానాన్ని తయారు చేశారని.. మనం దాని కోసం పోరాటం చేయాలని అన్నారు.

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం
## పనిచచేయని వారి పదవులు ఊడబెరుకుతాం

**రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష**
**కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది**
**పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సిఎం రేవంత్**




**హైదరాబాద్,ఫిబ్రవరి28:**పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొన సాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు.

## భాజాపా పాలనలో అణచివేత విధానాలు
**పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:** సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపిం చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. ప్రచారం చేయడంలో కొంత వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో తెలంగాణలోనే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం పండించినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇవన్నీ జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలని వివరించారు.

# గత పదేళ్లలో టన్నెల్
# ఎందుకు పూర్తి చేయలేదు

**మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అని హరీశ్ రావు అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేక పోయారన్నారు. హరీశ్ రావు సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడని ఎద్దేవా చేశారు. అడిగిన దానికి తప్పు.. అన్నిటికి హరీశ్ రావు స్పందిస్తారని విమర్శించారు. ప్రమాదం జరగగానే హరీష్ రావు ఎందుకు రాలేదని మంత్రి జూపల్లి ప్రశ్నిం చారు. గాంధీ భవన్‌లో మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కి హరీష్ రావు వంద వాహనాల్లో యుద్దానికి వెళ్లినట్లు వచ్చారు. అడిగిన దానికి తప్పు.. అన్నింటికి ఆయన స్పందిస్తారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేకపోయారు. డబ్బులు లేక తవ్వలేదా ఎస్-ఎల్‌బీసీ లేదా.. కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని తవ్వలేదా?. హరీష్ సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడు. ప్రమాదం జరగగానే హరీష్ ఎందుకు రాలేదు. నేను ఒక్కడినే టన్నెల్ లోపలికి వెళ్ళాను.

## కృషి, పట్టుదల,
**శ్రమ ఉంటే ఏదైనా సాధించొచ్చు**
**: బ్రహ్మానందం**



**హనుమకొండ,ఫిబ్రవరి 28:** కృషి, పట్టుదల, శ్రమ ఉంటే ఏదైనా సాధించొచ్చని సినీనటుడు డాక్టర్ కె.బ్రహ్మానందం అన్నారు. వరంగల్ నిట్లో స్ప్రింగ్ స్ప్రి 2025 ప్రారంభించి మాట్లాడారు. చాలా పేదరికం నుంచి ఎన్నో అడ్డంకులు, అవహేళనలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం ఎంతో కష్టపడి చదివారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ :**
స్థానిక ముఖరంపురాలోని శ్రీ చైతన్య ఐపీఎల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ముకరంపుర మాజీ కార్పొరేటర్ వాలా రమణారావు గారు హాజరయ్యారని పాఠశాలల ఏ జీఎం ఎం రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వాలా రమణారావు గారు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఏ.జీ.ఎం ఎం.రాజు మాట్లాడుతూ సైన్స్ లో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్న శ్రీ చైతన్య ప్రోగ్రాం ని అందరూ అవలంబించాలని కోరారు. ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ పి.ప్రవీణ్ మాట్లాడుతూ ఆవిష్కరణలకు శ్రీ చైతన్య అకాడమీ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ






కార్యక్రమంలో శ్రీ చైతన్య ఐపీఎల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సునీల్ కాంత్,ఐ.పీ.ఎల్ ఇన్చార్జి జె.మోహన్, ఏ.వో.మనోహర్ రెడ్డి అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**హనుమకొండ/**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో పాఠశాలలో ప్రిన్సిపాల్ పాకాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సివీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సైన్స్ ఎక్స్ పో (ఎగ్జిబిషన్) ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సైన్స్ మనిషి జీవితంలో ఒక భాగమని స్పష్టం చేశారు. విజ్ఞాన శాస్త్రానికి సీవీ రామన్ చేసిన సేవలను గుర్తు చేశారు. సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని అన్నారు. సివి రామన్, శ్రీనివాస రామానుజన్, అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు



సాగాలని సూచించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రజనీకాంత్, సి బ్యాచ్ ఇంచార్జ్ మధు, ప్రైమరీ ఇంచార్జ్ గౌసియా, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ ప్రతిమ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వైభవంగా మహాలింగార్చన కార్యక్రమ ప్రశస్తం

**వేములవాడ**
శ్రీ రాజ రాజేశ్వర స్వామి - శివుని దయ - దేవతలకే దేవుడైన మహాదేవుని అనుగ్రహం మరియు ఆశీర్వాదంతో మహా లింగార్చన సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం జరిగింది. రాజన్న అనుగ్రహం గల వేములవాడ రాజేశ్వర స్వామి అను వంశిక అర్చకుల పవిత్రమైన సాంప్రదాయ మంత్ర సాధనలతో మరియు లోక కళ్యాణం కోసే చేసే పద్ధతులతో - సాయంసంధ్య ప్రదోషకాలంలో కార్యక్రమమే శివరాత్రి పర్వదినాన మహా లింగార్చన .శివరాత్రి - మహా లింగ అర్చన మరియు స్వామి వారికి అభిషేకం లో కార్యక్రమంలో వైదిక కర్మ మంత్రాల ధ్వని -తరంగ -ప్రకంపనాలతో సృష్టించబడిన ప్రతి ధ్వని - అద్భుతమైనఫ్రీక్వెన్సీ బ్యాండ్‌విడ్త్ మరియు అద్భుత మైన ఆధ్యాత్మిక శక్తిని వ్యాప్తి చేస్తుంది ,భక్తులందరూ మంత్ర ముగ్ధులై పాల్గొన్నారు, దైవభక్తితో పరమానందాన్ని పొందారు. ఈ ప్రక్రియలో "మహాన్యాస" సారథి కింద శరీర శుద్ధి మంత్రాల



శ్రేణిని జపించడం జరుగుతుంది. దీని తరువాత 16 సమూహాల రూపంలో 1128 దేవతలను ఆహ్వానిస్తారు. ప్రధాన దైవం: శివలింగం పుట్ట మన్ను ప్రధాన పదార్థం .లిఅన్ని ఆచారాలు వేద ప్రమాణాలు మరియు విధానాలను అనుసరిస్తాయి ముఖ్యంగా పాటించవలసిన సమయపాలన మరియు ప్రామాణికత .మహా లింగార్చన పూజ ఒక సంవత్సరం మొత్తం, అంటే 365 రోజులు శివుడిని ఆరాధించడం వల్ల ప్రయోజనం పొందడం కోసం నిర్వహిస్తారు మరియు ఇది భక్తులందరి జీవితంలో ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను మరియు చెడు ఆరోగ్యాన్ని అధిగమించడంలో సహాయపడుతుంది.జన్మకో శివరాత్రి అన్నారు. జన్మలో ఒకసారైనా శివరాత్రి రోజున శివయ్య దర్శనమయిన చాలు జన్మ ధన్యమయినట్లే అని కూడా అన్నారు.మహా లింగార్చన చేయడం వల్ల భూత, భవిష్యత్ జన్మ దోషాలు తొలగిపోతాయి.శ్రీ రాజరాజేశ్వర స్వామి అందరిని ఆయురారోగ్యాలతో ఆశీర్వదించాలని కోరుకుంటూ,జై శ్రీ రాజరాజేశ్వర స్వామిజై జై వేములవాడ రాజన్న పరమ ప్రదీప్ కుమార్ ,వార్తలు పత్రిక , విద్యా మరియు ఆధ్యాత్మిక కన్సల్టెంట్.

# జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సైన్స్ ఎక్స్ పో



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 28**
కరీంనగర్ కొత్తపల్లి మండలంలోని చింతకుంటలోని శ్రీ చైతన్య సీబీఎస్ఈ, సిఓ ఐపీఎల్ బ్రాంచ్ లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఎక్స్ పో కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ వంగల శ్రీనివాస్, ప్రిన్సిపాల్, రాజ్ కుమార్ ఆచార్య, వైస్ ప్రిన్సిపల్ లీలావతి, సిఓఐపీఎల్ ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి, సి ఇన్చార్జ్ జయ వర్ధన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసోసియేట్ ప్రొఫెసర్ వంగాల శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సత్కరించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేశారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు, ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమ, జిఎం నాగేంద్ర, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, కరీంనగర్ జోన్ ఏజిఎం రాజు, డివిజనల్ మేనేజర్ సదాశివ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రీ ప్రైమరీ ప్రైమరీ కోఆర్డినేటర్లు సరిత, మహాలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో కిషన్ రెడ్డి, ఔట్సోర్సింగ్ ఇంచార్జ్ రంజిత్, క్యాంపస్ ఇంచార్జ్ నాగేంద్ర, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వివక్ష విషవలయంలో ప్రపంచ మానవాళి !

(01 మార్చి "శూన్య వివక్ష దినం" సందర్భంగా) ప్రపంచవ్యా ప్తంగా వివక్ష కోరులు చాచింది. "నువ్వు తక్కువ కులం వా డివి, నువ్వు కర్రెగా ఉన్నావు, నువ్వు దొడ్డుగా ఉన్నావు, నువ్వు పేదోడివి, నువ్వు అబలవు" లాంటి వివక్ష వచనాలు మన నిత్య జీవితంలో తరుచుగా ఉంటాం. కుల, మత, వర్గ, వర్ణ, జాతి, లింగ, హెచ్ఐవి/ఏయిడ్స్ అనారోగ్య వివక్షలు నేటి డిజిటల్ యుగంలో కూడా కొనసాగడం విచారకరం. విశ్వవ్యాప్తంగా విస్తరించిన వివక్ష విష వృక్షాలను కూకటివేళ్లతో పెకిలించడానికి యుఎన్ఏఐడిఎస్ నేతృత్వంలో 2014 నుంచి ప్రతి ఏట 01 మార్చిన "జీరో డిస్క్రిమినేషన్ డే" లేదా "శూన్య వివక్ష దినం" లేదా "వివక్ష రహిత దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.శూన్య వివక్ష దినం-2025 ఇతివృత్తం: 2025 శూన్య వివక్ష లేదా వివక్ష రహిత దినం ఇతివృత్తంగా "వి స్టాండ్ టుగె దర్ లేదా మనం ఐక్యతతో నిలబడదాం" అనే అంశాన్ని తీసు కోవడం జరిగింది. విశ్వమానవాళి చేయి చేయి కలిపి మానవ హారం పడుతూ వివక్ష భావనలను మంట కలపడానికి కృషి చే యాలి. పక్షపాతాలు, సామాజిక కంళంకాలు, అన్యాలకు వ్యతి రేకంగా కూడా ప్రచారం చేయడం జరుగుతుంది. వ్యక్తులు, సం ఘాలు, ప్రభుత్వాలు, ఎన్జీవో సంస్థలు, యువజన సంఘాలు లాం టివి పరస్పర సహకారంతో ముందుకు సాగితే వివక్ష తొలగి పో వడం జరుగుతుంది. శూన్య వివక్ష సమాజ స్థాపనకు మార్గాలు: శూన్య వివక్ష దినం వేదికగా అన్ని వర్గాల పౌరులను గౌరవంగా చూసుకోవడం, మానవ హక్కులను కాపాడుకోవడం, మర్యాదలను నిలుపుకోవడం, పని ప్రదేశాల్లో వివక్ష, విద్య/ ఆరోగ్య, /ఉద్యోగాల్లో అసమానతలు, లింగ అసమానతలను చెరిపేయడం, వివక్ష నిర్మూలన చట్టాలను కఠినంగా అమలుచేయడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. వివక్ష అనే దురాచారాల పట్ల అవగాహన కల్పించడం, సమానత్వ భావనలను కాపాడడం, అన్ని వర్గాల ప్రజలను జాగృత పరచడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. పౌర సమాజాన్ని జాగృత పరచి శూన్య వివక్ష లేదా వివక్ష రహిత ప్రపంచ మానవ సమాజాన్ని సృష్టించుకుందాం, వివక్షకు వ్యతిరేకంగా గళాలను వినిపిద్దాం.
డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సింగాపూర్ విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

## -సైన్స్ డే సంద్భంగా క్విజ్ కార్యక్రమం నిర్వహణ.

**కరీంనగర్/హుజురాబాద్, ఫిబ్రవరి 28**
మండలంలోని సింగాపూర్ వి.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.ఎన్ హనుమాకుమార్ మాట్లాడుతూ. ప్రముఖ భారత శాస్త్రవేత్త,వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుకొన్న రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం మనదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్ర వరి 28న నేషనల్ సైన్స్ డే (జాతీయ సైన్స్ దినోత్సవం) జరు పుకుంటాం అని,సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారని,రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28వ తేదీన ఆవిష్కరణలోకి వచ్చినదని అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు ఈ రోజును సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని,విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి,సైన్స్ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవాలనీ, ప్రతి సంవత్సరం ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరు పుతుంటారని,ఈ 2025వ సంవత్సరంలో వికసిత్ భారత్ కోసం సైన్స్,ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత' థీమ్‌తో ఈ



జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారని,రామన్ ఎఫెక్ట్' లేదా రామన్ స్కాటరింగ్ ప్రకారం ఒక కాంతి పుంజం పారదర్శక పదార్థం గుండా వెళ్ళి నప్పుడు అది చెల్లాచెదురుగా వెళ్లి ఆ పదార్థం యొక్క పరమాణు నిర్మాణం గురించి సమాచారాన్ని వెల్లడిస్తుందనీ ఈ ఆవిష్కరణ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలు చుకోవడానికి దారితీసిందని,ఈ ఆవిష్కరణ తర్వాత భారత ప్రభు త్వం సి.వి రామన్‌ను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నతో సత్కరించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.ఎన్ హనుమాకుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.క్విజ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శనిగరపు రజిత,చల్లురి సతీష్,తాల్లపెల్లీ అజయ్ కుమార్,సిద్ధమల్ల విజయ్, పోతీరెడ్డి హరీ ష్భాస్కర్, మహేష్,సదయ్యా,రమాదేవి,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చప్పిడి రాము ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నా మొదటి ప్రాధాన్యత ప్రజాసేవ కి చప్పిడి రాము**
**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కారంపూడి మండల పరిధిలో 1-3-2025 శనివారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కారంపూడి-2 సచివాలయం నందు ఉచిత కంటి వైద్య లశిబి రం నిర్వహిస్తున్నామని చప్పిడి రాము విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి ఐ కేర్ వారి ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. చెరుకుపల్లికి చెందిన శ్రీ కామాక్షి ఐ కేర్ వారిచే కంప్యూటర్తో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరం నందు తలనొప్పి, కంటినొప్పి, కంటిలో పుసులు కట్టుట, దూరపు చూపు కనపడకపోవడం, దగ్గర చూపు కనపడకపోవుట, శుక్లాలు, అనేక రకమైన కంటి బాధలతో ఇబ్బంది పడే వారికి కంప్యూటర్ తో పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్ష చేసిన తర్వా



త అవసరమైనా వారికి మందులు, శుక్లాం ఉన్న వాళ్ళకి ఉచితంగా ఆపరేషన్ చేయించబడును. కళ్ళజోడు అవసరమైన వాళ్లకి తక్కువ ధరలో కళ్ళజోడు ఇవ్వబడునని తెలియజేశారు. కామాక్షి ఐ కేర్ డాక్టర్ వాసు దేవరావు, డాక్టర్ బాబుజి, ఈ శిబిరంలో పాల్గొంటారు. ఈ శిబిరానికి వచ్చే ప్రజలు ఆధార్‌కార్డుతీసుకొనిరావాలనివారు. తెలిపారు

# యరపతినేని,గురజాల గొప్పతనాన్ని గుర్తుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఈరోజు అసెంబ్లీలో జరిగినటీడీఎల్పీ సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**
**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
తెలుగుదేశం పార్టీ ప్రయాణం, 2014 లో ప్రభుత్వ ఏర్పాటులో గురజాల నియోజకవర్గం, యరపతినేని ప్రత్యేకత, ప్రాధాన్యాన్ని మరో సారి గుర్తుచేశారు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు. శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం జరిగిన టీడీఎల్పీ కీలక సమా వేశంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గు రించి ప్రత్యేకంగా ప్రస్తా వించారాయన. 2014 లో తెలుగుదేశం పార్టీ పునరాగమనం, ప్రభు త్వ ఏర్పాటులో ఇక్కడి నుంచే నాంది ప్రస్తావన జరిగిందన్నారు. 2013 సెప్టెంబర్ 1న ఆత్మగౌరవ యాత్ర ఎక్కడ నుంచి మొద లుపెట్టాలని ఆలోచిస్తున్నప్పుడు యరపతినేని ముందుకు వచ్చి గురజాల నియోజకవర్గం నుంచి ప్రారంభించాలని కోరారని తెలిపారు సీఎం చంద్రబాబు. ముందుకొచ్చి యాత్ర చేపట్టిన దగ్గర్నుంచి యరపతినేని దగ్గరుండి విజ యవంతం చేశారన్నారు. ఆ ఆత్మ గౌరవ యాత్రతో విజయం సాధించి 2014 లో అధికారంలోకి వచ్చామని గుర్తు చేసుకున్నారు సీఎం చంద్రబాబు

# బ్యాలెట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్, ఫిబ్రవరి 28**
కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల పరిశీలకులు బెన్హార్ మహేష్ దత్ ఎక్క, బుద్ధ ప్రకాష్ జ్యోతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల బ్యాలెట్ బాక్సులు ఉంచిన స్ట్రాంగ్ రూమ్‌లకు శుక్రవారం తెల్లవారు జామున సీళ్లు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గురువారం రాత్రి నుండి బ్యాలెట్ బాక్సులు రావడం మొదలైందని, శుక్రవారం తెల్లవారుజాము వరకు వివిధ జిల్లాలకు సంబంధించిన మొత్తం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేర్చామని అన్నారు. ఎన్నికల అధికారుల కృషి, వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకరంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. మార్చ్ 3 నుండి జరిగే కౌంటింగ్ ప్రక్రియ సైతం సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల బ్యాలెట్ బాక్స్ లను వేర్వేరుగా భద్రపరిచడం జరిగిందని అన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా లెక్కింపు ఉంటుందని తెలిపారు. మార్చి 8 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని



అన్నారు . జిల్లా యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద వద్ద ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను తీసుకుందని, ప్రతీరోజు ఎన్నికల అధికారులు వీటిని పర్యవేక్షిస్తారని అన్నారు. అంబేద్కర్ స్టేడియం వద్ద



మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు . రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య భీమా

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అదిరిపోయే శుభవార్త చెప్పింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం. తాజాగా ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇవాళ బడ్జెట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఈ ఏడాది నుంచి కొత్త పథకం అమలులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటన చేశారు మంత్రి పయ్యావుల కేశవ్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 25 లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని అమల్లోకి తీసుకు వస్తున్నట్లు వెల్లడించారు మంత్రి పయ్యావుల కేశవ్. దీనివల్ల మధ్యతరగతి అలాగే పేద ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ప్రత్యేకంగా ఈ బడ్జెట్లో ఆరోగ్య శాఖ కోసం 19264 కోట్లు కేటాయించింది చంద్రబాబు కూటమి ప్రభుత్వం..

# విద్యార్థులు శాస్త్రవేత్తలై సమాజానికి సేవలందించండి

**విద్యార్థులకు కరస్పాండెంట్ వేణుగోపాల్ పిలుపు**
**శాతవాహన స్కూల్లో సివి రామన్ జయంతి వేడుకలు**















**సిరిసిల్ల :** శాస్త్రీయంగా ఆలోచించండి..శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయండి అంటూ కరస్పాండెంట్ వేణుగోపాల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని బి వై నగర్ లో గల శాతవాహన స్కూల్ లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రైన్బో స్కూల్ కరస్పాండెంట్, ట్రస్మ జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు తీరు ఆలోచించి ముందుకు పోవాలని పేర్కొన్నారు. కరస్పాండెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు సార్ సి వి రామన్ ఎ బి జె అబ్దుల్ కలాం సుభాష్ చంద్రబోస్ మేరీ విలీయం చేసిన సేవలను కొనియాడారు. వారి భాటలో విద్యార్థిని విద్యార్థులు నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి. ఈ విజ్ఞాన ప్రదర్శనలో యూకేజి నుంచి ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుగోపాల్ మరియు శ్రీనివాస్ సార్, టీచర్లు సువర్చల, విద్య, శైలజ, లీల, అక్షర, వేదశ్రీ తదితరులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర టైగర్ ఎమ్మెల్యే శ్రీ గౌరవ హరీష్ రావు జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ గౌరవ కవిత ని కలిసిన

**తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి విజయ్ కుమార్**





**షాద్ నగర్ :** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర టైగర్ సిద్దిపేట్ శాసనసభ్యులు హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర జాగృ తి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ ముద్దుబిడ్డ కవిత ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మ హాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలుపు తూ శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం పుణ్యక్షే( తమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ ప్రసా దాలు అందించిన వారు.కేటీఆర్ సేన రం గా రెడ్డి జిల్లా ఇన్చార్జ్ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్య దర్శి జాతీయ బీసీ సంక్షేమ సంఘంతెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ఆల్ ఇండియా బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘంవిజయ్కుమార్.

## శ్రీశైల భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కృప అందరిపై ఉండాలి

**బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ శ్రీశైలం మల్లిఖార్జున స్వామివారిని దర్శించుకున్న వై.రవీందర్ యాదవ్, రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ యువత విభాగం**



**షాద్ నగర్ :**
శ్రీశైల భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కృప అందరిపై ఉండాలని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ ఆకాం క్షించారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయ కులు, బీఆర్ఎస్వి నాయకులతో కలిసి శ్రీశైల భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామిని దర్శిం చుకున్న అనంతరం మాట్లాడారు. మహాశి వరాత్రిని పురస్కరించుకొని స్వామివారిని దర్శిం చుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తు న్నానని, శ్రీ మల్లికార్జున దర్శన భాగ్యం శుభా నికి సూచకమని అభిప్రాయపడ్డారు. హిందూ సనాతన ధర్మంలో శ్రీశైలం క్షేత్రానికి ఉన్న ప్రత్యే కత మనందరికీ తెలుసని, ఆపదలో స్వామి వారిని కొలిస్తే మంచి జరుగుతుందనే భావన ప్రతి హిందువులో ఉంటుందని అన్నారు. వై. రవీందర్ యాదవ్ తో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ యువత విభాగం నాయకులు శ్రీ మల్లిఖార్జున స్వామినిదర్శించుకొనిమొక్కులుతెలుసుకున్నారు.

# చదువుతో సంస్కారం తోడైతేనే విజయం వరిస్తుంది

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్**






**మెట్పల్లి :** చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం తోడైతేనే ఎంచుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని విశ్రాంత ప్రిన్సిపాల్, రచయిత, కాలమిస్ట్ అన్నారు. మెట్పల్లి ప్రభుత్వ మైనారిటీ పాఠశాల, జూనియర్ కళాశాల ముఖ్య అతిథిగా విద్యార్థులనుద్దేషించి మాట్లాడుతూ సైన్స్ రంగంలో పరిశోధనలు చేసే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ విద్యార్థుల్లో మానసిక ఆందోళన పెరిగిందని, భయం వీడితేనే సత్ఫలితాలు అందుతాయని తెలిపారు. సైన్స్, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథ్స్ రంగాల్లో నిష్ణాతులైన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్షలో కొంత ఎక్కువ మార్కులను సాధిస్తూ తమ రికార్డును తానే బ్రేక్ చేస్తూ ఎదగాలన్నారు. ఇంటర్లో 900 మార్కులు, 10వ తరగతిలో 9.0 గ్రేడ్ దాటిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తామని ప్రకటించారు. గౌరవ అతిథి లయన్ రాళ్లబండి శంకర ప్రసాద్? రెడ్డి మాట్లాడుతూ గురువుల బోధనలు నమ్మిన వారందరూ తమ తమ జీవితాల్లో అద్భుతాలను సాధించారని అన్నారు. మనిషిగా మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు. సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తమ కళాశాల విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేసారు. మెట్పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్ కూడా పాల్గొని మాట్లాడారు. ఈ వేదిక మీద రాజరాజేశ్వర లయన్స్ క్లబ్ సౌజన్యంతో పదవ తరగతి, ఇంతటర్ విద్యార్థులకు 100 మందికి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ ఉచితంగా వితరణ చేసారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందజేత.



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 28**
మన ఊరు మండల పరిధిలోని అతిమ్యాల ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దాత దూదగుండ జనార్ధన్ రెడ్డి కంప్యూటర్ ప్రింటర్ స్కానర్ పరికరాలను శుక్రవారం నాడు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని 50 వేల రూపాయల విలువ చేసే పరికరాలను ఉచితంగా అందించడం జరిగిందన్న రు. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల సమస్యలు తీరు తాయని పేర్కొన్నారు. కాగా దాతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ రాథోడ్ ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ కుమార్, శివకుమార్ , వెంకటరమణ, నవీన్ లు పేర్కొన్నారు.

# నేటి యువత శాస్త్రీయ స్ఫూర్తిని నింపుకోవాలి

**డా : బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్**







**కరీంనగర్ :** ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సి. వి. రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని శాస్త్రీయ స్ఫూర్తిని నింపుకొని సర్వోత్తమ శాస్త్రజ్ఞులుగా ఎదగాలని డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్, పాఠ్యపుస్తకాల రచయిత, కాలమిస్ట్ విద్యార్థి నీవిద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కరీంనగర్ వాణినికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ దినోత్స వానికి ముఖ్యఅతిథిగా హాజరై సి వి రామన్, అబ్దుల్ కలాం చిత్ర పటాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ ప్రకృతిలో జరిగే పలు ప్రక్రియలను ప్రశ్నించడమే సైన్స్ అవుతుందని, మనం చూసిన ప్రతి అంశం లోతులను తెలుసుకోవడానికి కృషి చేయాలన్నారు. రామన్ ప్రభావాన్ని కనుగొన్న సి వి రామన్ అత్యున్నత పరిశోధనలకు గుర్తింపుగా నోబెల్ బహుమతితో పాటు భారత రత్న కూడా ఆయనను వరించిందని గుర్తు చేశారు. భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, గణితాల ఆధారంగా ఉన్నత చదువులు చదివి పరిశోధనలు చేసే స్థాయికి ఎదిగి రామన్ వారసులమని రుజువు చేసుకోవాలని సూచించారు. వాణినికేతన్ అధ్యక్షులు శ్రీమతి రేణుక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సి పల్ కోట లక్ష్మారెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు అనంతాచార్య, సలహాదారు హనుమంతరావు, ఆర్ శంకర ప్రసాద్? రెడ్డిలు గౌరవ అతిథులుగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. అనంతరం విద్యార్థినీ నిద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్స్ ప్రదర్శనను అతిథులు తిలకించి యువతను అభినందించారు.

## తంగళ్ళపల్లి మండలం, మండే పెళ్లి గ్రామ శివారులోని,



**రాజన్న సిరిసిల్ల/తంగళ్ళపల్లి,**
కేసీఆర్ నగర్ లో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవా రం సాయంత్రం సమయంలో 6:30 గంటల సమయంలో కెసిఆర్ నగర్ కాలనీకి చెందిన గరిక ప్రవీణ్ అనే 25 సంవత్సరాల యువకుడు గత కొంతకాలంగా పెయింటర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతనికి చేతినిండా పని దొరకకపోవడంతో సిరిసిల్లలోని ఓ కిరణ షాపులో పనికి కుదిరాడు గత కొద్ది రోజుల నుండి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. సాయంత్రం ఆరున్నర గంటల ప్రాంతంలో మృతుని తల్లి చూసేసరికి బెడ్ రూమ్లో ఫ్యాన్ కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతునికి భార్య గాయత్రి, కుమారుడు గౌతమ్, కూతురు నికిత ఉన్నారు. మృతికి గల పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# గులాం అహ్మద్ హుస్సేన్ సేవలు అభినందనీయం

**నేటి ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరండి దారుస్సలాంలో బెలూన్లు ఎగురవేసిన ఎంఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రిం**



**కరీంనగర్, ఫిబ్రవరి28:-** నేటి ఏఐ ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరావాలని, శనివారం 10గంటలకు దారుస్సలామ్ లో ఉండేట్లుగా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంఐఎం 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎగురవేసే గ్యాస్ బెలూన్ల కార్యక్రమాన్ని, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ వైసీ ఆదేశాల మేరకు పాషా ఖాద్రి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాషా ఖాద్రీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నిరాటంకంగా కరీంన గర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రతి ఏడాదికి రెండుసార్లు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఓసారి, జల్సా రహమతుల్ లిల్ ఆలమీన్ (మీలాద్ నబీ) సందర్భంగా మరోసారి, తన సొంత ఖర్చుతో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయంలో దారుస్సలాం హెడ్ క్వార్టర్ లో, ఈ బెలూన్ ఎగరవేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుందన్నారు. గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎంపార్టీ పట్ల అంకితభావంతో, అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ పట్ల అమితమైన అభిమానంతో, ఉదార స్వభావాన్ని ప్రదర్శిస్తారని, ఎమ్మెల్యే పాషా ఖాద్రీ సంతోషం వ్యక్తం చేస్తూ.. గులాం అహ్మద్ హుస్సేన్ ను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం.. అంకిత భావంతో అహర్నిశలు శ్రమించే వారికి పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు యునూస్, సయ్యద్ గౌస్ మొహియుద్దీన్, ఘూలేబ్, ఫహీం, షాకిర్ నహ్దా, అబ్దుల్లా ఖాన్, షకీలోద్దీన్, తబ్రేజ్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**చిట్యాల ఫిబ్రవరి 28** జడల పేట ఉన్నత పాఠశాలలో సివి రామన్ రామ న్ ఎ ఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె వాసంతి తెలిపారువిద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనశాలను తిలకించి విద్యార్థులను అభి.నందించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ ,వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, లక్ష్మి, పావని,లావణ్య, శరత్ బాబు, రఘుపతి, రజిత, లింగయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తంగళ్ళపల్లి మండల ప్రెస్ యూనియన్ అధ్యక్షుడిగా దొంతుల ఆంజనేయులు



**రాజన్న సిరిసిల్ల/తంగళ్ళపల్లి,**

తంగళ్ళపల్లి మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు ) ఎన్నికలు మండల కేంద్రంలోని రైతు వేదిక పక్కన ఉన్న యూత్ క్లబ్ లో ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ రేగుల దేవేందర్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప మహేష్ లు వ్యవహరించారు .ఐజేయు మండల నూతన కమిటీకి ఎన్నికల నిర్వ హించగా కార్యవర్గ పదవులకు ఒక్కొక్క నామి నేషన్ రావడంతో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. తంగ ళ్ళపల్లి మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) మం డల అధ్యక్షుడిగా దొంతుల ఆంజనేయులు, ఉపా ధ్యక్షు లుగా ఎనుగందుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా రంగు శ్యామ్,కోశాధికారిగా గోనెపల్లి పరశురాములు,సహాయ కార్యదర్శిగా కంకణాల రాజేష్,ముఖ్య సలహాదారులుగా పుర్మాని రామ్ లింగారెడ్డి ,పిల్లి శ్రీనివాస్,బర్లబాలు,కార్యవర్గ సభ్యులుగా దాసరి పరశురాములు, ఆకుల శ్రీనివాస్,యేసు రాజు ,క్రాంతి కుమార్, మెతుకు శ్రీనివాస్,ఎండి ఉమర్,రమేష్ లు ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతానికి, అభివృద్ధికి,కృషి చేయాలని నూతన పాలకవర్గానికి సూచించారు.జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తూ, సమస్యలపై పోరాటం చేయాలన్నారు. అనంతరం నూతన పాలకవర్గానికి వారు శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ రేగుల దేవేందర్,జిల్లా కార్యదర్శి కాంభోజ ముత్యం,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప మహేష్,జర్నలిస్టులు బాలు,ప్రణయ్,సంతోష్,ఎస్ పాల్,మిడిదొడ్డి ప్రశాంత్, గజంకర్ యాదగిరి,సిద్దోజు ప్రశాంత్, ప్రశాంత్,సుద్దాల శ్రీనివాస్,పరమేష్ లు తదితరులు పాల్గొన్నారు..

# కోటప్పకొండ తిరునాల కు రికార్డ్ స్థాయిలో ఆదాయం.

**గత ఏడాది కంటే రూ14,19,945 లు అధిక ఆదాయం.:ఈఓ డి.చంద్రశేఖరరావు.**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**

కోటప్పకొండ అనగానే అందరికీ గుర్తొచ్చేది మహా శివరాత్రి తిరునాళ్ళు, ప్రభలు. రంగురంగుల విద్యుత్ దీప కాంతుల్లో అశేష భక్త జన సందోహం మధ్య జరిగే కోటయ్య ఉత్సవాలకు ఏపీలోని భక్తులతో పాటు పొరుగు రాష్ట్రాల భక్తులు కూడా విచ్చేస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినాన కోటప్పకొండ మొత్తం శివనామ స్మరణతో మారుమ్రోగిపోయింది. లక్షలాది మంది భక్తుల రాకతో త్రికూట పర్వతం సందడిగా మారింది. తమ ఇష్టదైవానికి శివుడు కి మొక్కులు చెల్లించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. ఫిబ్రవరి 26న మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లకు విచ్చేసిన భక్తులు ఆ త్రికోటేశ్వరుడిని దర్శించుకుని వివిధ రూపాల్లో స్వామివారికి రూ1కోటి 77లక్షల 68వేల172లు ఆదాయాన్ని సమర్పించారు. వివిధ రకాల పూజ టిక్కెట్ల ద్వారా రూ. 65,01,070 ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.38,17,395 లు అన్నదానం ఇతర స్కీముల ద్వారా 1,01,789 హుండీల కానుకల ద్వారా రూ.73,47,918లు ఆదాయం వచ్చిన ఆలయయ అధికారి డి.చంద్రశేఖర్ రావు తెలిపారు.

# ఘనంగా కారంపూడి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కుట్టు మిషన్ వ్యవస్థాపకులు విలియం హైవేకి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ర్యాలీతో తాసిల్దార్ కార్యాలయం లో వారికి ఉన్న సమస్యలను వినతి పత్రం ద్వారా తాసిల్దార్ కు అందజేశారు. మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అర్ వెంకటేష్ నాయక్ టైలర్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా మెంబర్ ఎస్.కె నజీర్ వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు అక్బర్ వలి వైస్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి సెక్రటరీ బి శంకర్ , వెంకటేశ్వర్లు, శ్రీను, సైదా, సీతా నాయక్, ముఖ్యుల్,తదితరులు పాల్గొన్నారు.ల



# సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుంది

**విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుంది శ్రీ చైతన్య స్కూల్ సైన్స్ సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు**







**కరీంనగర్** సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని విద్యతోపాటు విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక అంశాల్లోని నైపుణ్యాలను వారి ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ వావిలాలపల్లి, విద్యారణ్య పురి బ్రాంచ్ ల లో శుక్రవారం రోజున జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ లో విద్యార్థుల వైజ్ఞానిక , ఇతర ప్రదర్శనలను గంగాడి కృష్ణారెడ్డి తిలకించి , పలువురు విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మేధో సంపత్తిని గుర్తించడానికి కొన్ని సైన్స్ ఫెయిర్ కీలకంగా మారాయన్నారు. వైజ్ఞానిక మేలాల్లో సైన్స్ నమూనా ప్రాజెక్టులు విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకతకు దర్పణంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా పాఠశాల దశ నుంచి సైన్స్, గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడంలో ఈ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. దేశానికి శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందించిన ఎంతోమంది మహనుభావులు ఉన్నారనిఆర్యభట్ట మొదలు కొని అబ్దుల్ కలాం వరకు ఎంతోమంది ఆ దిశలో కృషి చేశా రని వారి స్ఫూర్తి గా తీసుకొని విద్యార్థులు ముందు కొనసా గాల ని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ , నాయకులు పాదం శివరాజ్ , బండారి ఆంజనేయులు తదిత రులు పాల్గొన్నారు.

# నేడు కారంపూడి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీకి సిద్ధం

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**



కారంపూడి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 7379 పెన్షన్లు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 1-3-2025 శనివారం నాడు ఉదయం 7 గంటల నుంచి పంపిణీ పెన్షన్ పంపిణీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. ఈ పంపిణీ ప్రక్రియలో పెన్షన్ పంపిణీ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ప్రతి పెన్షన్ లబ్ధిదారుని ఇంటి వద్ద పంపిణీ చేయడం జరుగుతుంది. వృద్ధిపరంగా లబ్ధిదారుడు ఇంటి నుంచి 300 మీటర్ల దూరం కంటే ఎక్కువ దూరంలో ఉంటే వాళ్లకి పెన్షన్ పంపిణీ సమయంలో పెన్షన్ రీమార్క్ పెట్టి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. వృద్ధులకు పెన్షన్ ఇచ్చిన తర్వాత పెన్షన్ సిబ్బంది నమస్కారం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఐవిఆర్ కాల్స్ సీఎం సందేశం వచ్చే నెల నుంచి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎంపీడీవో గంట శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

**ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి**
**పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు**
**మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీసబ్ రిజిస్ట్రర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలిఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**





**కరీంనగర్, ఫిబ్రవరి 28** ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాల్లో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షల నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని,ని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ సమీక్షిస్తూ లీసిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ -2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకుపరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని,ని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులు నడపాలని అన్నారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 17799 మంది, రెండవ సంవత్సరం లో 17763 మొత్తం 35562 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందుకు గాను 37 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ ఎగ్జామ్ కమిటీ మెంబర్లు ఆంజనేయరావు, సత్య వర్ధన్ రావు, శర్మ, మధుమోహన్ రావ్ పాల్గొన్నారు.

# శ్రీ రాగా ప్లే హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**భద్రాద్రి కొత్తగూడెం** కొత్తగూడెం మేదరబస్తి లోని శ్రీ రాగా ప్లే %ం% హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్యం మల్లారపు.వర ప్రసాద్ మరియు మల్లారపు.కవితలు హాజరయ్యారు.ఈ సందర్భంగా హై స్కూల్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు , సైన్స్ ఎక్స్పిబిట్స్ , క్విజ్ పోటీలు నిర్వహించారు..ఈ పోటీల్లో జాహ్నవి (10దా),రిషిత్ రాణా(9దా), నిహాల్ (9దా) ,కార్తిక్ (8దా) బహుమతులు గెలుచుకు న్నారు.ప్లే స్కూల్



చిన్నారుల ఫాన్సీ డ్రెస్సులు అలరించాయి.వీరిలో సర్ సి వి రామన్ గా హుస్సేన్ (యుకె జి),అబ్దుల్ కలాం లా చైత్రిక (యు కె జి) ఫాన్సీ డ్రెస్సుల్లో వచ్చారు.ఈ సందర్భంగా యాజమాన్యం సైన్స్ ఉపాధ్యాయులు: సర్వేశ్వర రావు (ఫిజిక్స్ ) %ం% రేష్మ (బయాలజీ) లను బహుమతులతో సత్కరించింది.కరస్పాండెంట్ వర ప్రసాద్ మాట్లాడుతూ సర్. సి.వి.రామన్ నా మతం , నా ఆరాధ్య దైవం సైన్స్ అన్నారని,రామన్ ఎఫెక్టు ఫలితమే ఈ జాతీయ సైన్స్ దినోత్సవం అని అన్నారు.రామన్ ఎఫెక్టు ఆవిష్కరణ జరిగి సరిగ్గా ఈ రోజుకు 95 సంవత్సరాలైంది అని అన్నారు.డైరెక్టర్ కవిత మాట్లాడుతూ ఎంతోమంది సైంటిస్టులు ఈ ప్రపంచానికి విలువైన విజ్ఞానం అందించారని..సైన్స్ నిత్య జీవితంలో ఓ ముఖ్యమైన అంశంగా మారిందని అన్నారు ఈ నాటి విద్యార్థులే రేపటి భావి భారత సైంటిస్టులని వారన్నారు..ఈ కార్యక్రమంలో రాంబాబు, కౌసర్ శోభ , జ్యోతి,రాంసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు..

# గుడివాడ తమ్ముళ్ల డిమాండ్ విన్నారా బాబూ!

**గుడివాడ :**రాష్ట్రంలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. వైసీపీ హయాంలో నోరు పారేసుకుని దూషణలతో విరుచుకు పడిన వారిని వరుస పెట్టి.. అరెస్టు చేస్తున్న విషయం తెలిసిందే. కొందరిని సోషల్ మీడియా కేసుల్లో అరెస్టు చేస్తుంటే.. మరికొందరిని ఇతర కేసుల్లోనూ అరెస్టు చేస్తున్నారు. గత వారంలో రెండు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. గతంలో నారా కుటుంబంపై తీవ్ర ఆరోపణలు చేసిన వల్లభనేని వంశీని అరెస్టు చేశారు. కారణం ఏదైనా ఆయన జైల్లో ఉన్నారు.దీంతో గన్నవరం నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. అరెస్టు తర్వాత.. అంతో ఇంతో తమకు సానుభూతి వస్తుందని అనుకున్నా.. నాయకులకు అలాంటిదేమీ చిక్కలేదు. ఇక, ఇప్పుడు పోసాని కృష్ణమురళి అరెస్టు., దీనిపై కూడా.. టీడీపీ నాయకులు సహాజనసేన నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాపం అమాయకుడు.. అంటూ వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్లు ఇస్తున్నారు.



గతంలో పోసాని చేసిన వ్యాఖ్యల వీడియోలను వైరల్ చేస్తున్నారు.కట్ చేస్తే.. ఇప్పుడు గుడివాడ తమ్ముళ్లు ఆవేదనలో ఉన్నారు. ఇక్కడ నుంచి గతంలో విజయందక్కించు కుని వైసీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన కొడాలి నాని అరెస్టు కోసం చాలా మంది ఎదురు చూస్తున్నా రు. చంద్రబాబు, నారా లోకేష్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతోపాటు.. చంద్రబాబును వాడు.. వీడు అంటూ ఆయన వ్యాఖ్యానించిన విషయాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఇన్ని నెలలు అయిపోయినా.. గుడివాడ నానిపై ఎవరూ ఫిర్యాదులు చేయలేదా? లేక చేసినా.. మౌనంగా ఉన్నారా? అనేది పెద్ద చర్చగా మారింది.

పెట్టాలంటే అనేక కేసులు..!గుడివాడ నానీపై పెట్టాలంటే.. అనేక కేసులు ఉన్నాయని టీడీపీ వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో నేరుగా చంద్రబాబుపైనా.. నారా లోకేష్‌లపైనా చేసిన దూషణలను ప్రస్తావిస్తున్నారు. అలాగే.. తన సొంత నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వేదికలు నిర్మించి.. క్యాసినో వంటివి ఆడించిన విషయాన్ని కూడా ప్రస్తావి స్తున్నారు. ఇక, దురుసు ప్రవర్తన, నియోజకవర్గంలో టీడీపీ నేతలపై దాడులు ఉండనే వున్నాయి. అయినప్పటికీ.. నానీ విషయంలో ఎందుకో ఉదాసీనంగా ఉన్నారంటూ.. గుడివాడ నేతలు గుసగుసలా డుతుండడం గమనార్హం.

# మరో దారుణం భార్య వేధింపులకు భర్త ఆత్మహత్య.. కన్నీటితో సెల్ఫీ వీడియో!



**బెంగళూరు:**గత ఏడాది డిసెంబర్ లో బెంగళూరులో టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అతుల్.. ఆత్మహత్యకు ముందు సుమారు 40 పేజీల లేఖతో పాటు 80 నిమిషాల వీడియో కూడా రికార్డ్ చేశాడు! బెంగళూరులోని ఓ ప్రైవేటు సంస్థలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేస్తున్న అతుల్ సుభాష్.. తన భార్య, ఆమె కుటుంబ సభ్యులు విపరీతంగా వేధించినట్లు తెలిపాడు. ఈ సమయంలో.. ఆ ఘటనను గుర్తుకు తెచ్చేలా మరో టెక్కీ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. ఆత్మహత్యకు ముందు.. ఇతడు కూడా ఒక భావోద్వేగ వీడియో రికార్డ్ చేసి, అందులో తన భార్యపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీంతో... ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది. ఈ సందర్భంగా.. బెంగళూరులో అతుల్ సుభాష్ ఘటన జ్ఞప్తికి తెస్తున్నారు నెటిజన్లు.అవును... ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రా డిఫెన్స్ కాలనీకి చెందిన మానవ్ శర్మ (35) ఐటీ కంపెనీలో రిక్రూట్మెంట్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఈ సమయంలో తాజాగా తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అంతకంటే ముందు.. ఓ భావోద్వేగ వీడియో రికార్డ్ చేసి, అందులో తన భార్యపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ వీడియోలో శర్మ కన్నీటి పర్యంతమవుతూ మాట్లాడారు!

ఈ సందర్భంగా... తన భార్య తనను విపరీతంగా వేధించి ందని.. తనతో తరచూ దురుసుగా ప్రవర్తించేదని.. ఆమె నడవడికపైనా తనకు అనుమానం వచ్చిందని.. ఈ క్రమంలో ఇది వరకే తాను ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించానని.. రోజు రోజుకీ తన భార్య వల్ల మరింత మానసిక క్షోభకు గురవు తున్నానని.. అందువల్లే అంతిమంగా ఈ నిర్ణయం తీసు కున్నానని వెల్లడించారు!ఇదే వీడియోలో మానవ్ తన తల్లి తండ్రులకు క్షమాపణలు చెప్పారు. ఇందులో భాగంగా.. పాపా, మమ్మీ, అక్కా.. సారీ.. ఇక నేను వెళ్లిపోతున్నా" అని అన్నారు. ఈ సందర్భంగా.. సమాజంలో పురుషుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉండా ల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎవరో ఒకరు దయచేసి మగవారి గురించి గొంతు విప్పాలని మానవ్ కోరుతూ... ఉరి బిగించుకున్నారు!ఈ వ్యవహారంపై మానవ్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా.. తన కుమారుడికి గత ఏడాది వివాహం అయ్యిందని.. పెళ్లి తర్వాత ఉద్యోగరీత్యా తనతో పాటు తన భార్యను ముంబైకి తీసుకె ళ్లాడని.. అయితే, అక్కడ తరచూ గొడవలు జరిగేవని.. కుటు ంబాన్ని తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు ఆమె బెదిరి ంచేదని తెలిపారని తెలు స్తోంది.ఇదే సమయంలో... తమ కోడలు, కుటుంబ సభ్యులతో కలిసి తన కుమారుడిని విపరీ తంగా బెదిరించారని.. అందు వల్లే మానవ్ తీవ్ర మానసిక ఒత్తి డికి గురై ఆత్మహత్య చేసు కున్నారని తెలిపారని అంటు న్నా రు. ఈ ఘటన.. భార్య వేధిం పులు తాళలేక అంటున్నారు.

# డ్రోన్లు.. కుక్కలతో పూణె రేప్ కేస్ నిందితుడ్ని పట్టేశారు

**పూణె:**దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన పూణె రేస్ కేస్ నిందితుడ్ని పోలీసులు పట్టుకున్నారు. అక్కా అంటూ మాయమాటలు చెప్పి.. మహారాష్ట్ర ఆర్టీసీ బస్సులోకి తీసుకెళ్లి రేప్ చేసిన వైనంపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. ఈ కేసులో నిందితుడ్ని 75 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారు. నిందితుడ్ని గుర్తించేందుకు జాగిలాలు.. డ్రోన్లను కూడా రంగ ంలోకి దించారు. మొత్తానికి పోలీసుల ప్రయత్నాలు ఫలి ంచాయి.మహారాష్ట్రలోని పూణె నగరంలో చోటు చేసుకున్న ఈ అత్యాచార ఘటన పెను సంచలనంగా మారింది. అత్యంత రద్దీగా ఉండే బస్ స్టేషన్లలో ఒకటైన స్వర్ గేట్ లో మంగ ళవారం ఉదయం ఆరు గంటల వేళలో ఈ దారుణం చోటు చేసుకుంది. సొంతూరుకు వెళ్లేందుకు ఒక యువతి బస్టాండ్ కు చేరుకుంది. 'అక్కా' అంటూ ఆమెతో మాటలు కలిపిన నిందితుడు ఆమె వెళ్లాల్సిన ఊరికి చెందిన బస్సు వేరే చోట ఉందని నమ్మించాడు. ఆ బస్సు బస్ స్టేషన్ కు కాస్త దూరంలో ఉందని చెప్పాడు.అతడి మాటల్ని నమ్మిన ఆ యువతి.. కాస్త



దూరంలో ఎవరూ లేని చోట ఆగి ఉన్న బస్సును చూపించాడు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్ దగ్గరకు ఆమెను తీసుకెళ్లాడు. ఎవరూ లేరు కదా? అంటే.. బస్సు లోపల నిద్ర పోతుంటారని.. లైట్లు వేసుకోలేదని నమ్మించాడు. బస్సులోపలకు వెళ్లినంతనే ఖాళీగా ఉండటం.. ఆ వెంటనే బస్సు డోర్ మూసిన దుర్మార్గుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అత్యాచారానికి కేవలం వంద మీటర్ల దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉండటం.. ఈ అత్యాచార ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమైంది.దీంతో అలెర్టు అయిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు దత్తాత్రేయ రామదాస్ గా గుర్తిం చారు. గతంలో అతడిపై పలు నేరాల మీద కేసులు న్నాయి. 2019 నుంచి బెయిల్ మీద ఉన్న అతన్ని పట్టుకు నేందుకు 13 స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకునే విషయాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు.. నింది తుడి ఆచూకీ కోసం డ్రోన్లు.. జాగిలాల్ని సె ్తతం రంగంలోకి దించారు.ఇతగాడి ఆచూకీ తెలిపిన వారికి రూ.లక్ష రివార్డు ప్రకటించారు. శ్రీరూర్ చెరుకు తోటలో దాక్కు న్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. గురువారం అర్ధ రాత్రి నిందితుడికి ఆకలేసి ఒక ఇంటికి వెళ్లాడు. వారు ఇతన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చా రు. వెంటనే స్పం దించిన పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని రామ్ దాస్ ను అరెస్టు చేశారు. వీడిని కఠినంగా శిక్షించాలన్న డిమాండ్ వస్తోంది.

# మాది మూలధన వ్యయం..

## వైసీపీది వ్యక్తిగత వ్యయం పయ్యావుల

**అమరావతి:**ఏపీ బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూల ధన వ్యయం(క్యాపిటల్ ఎక్స్ పెడించర్) గురించి మాట్లాడుతూ.. తాము మూల ధనవ్యయం అనే పదానికి నిర్దిష్ట అర్థంలో నిధులు ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. కానీ, వైసీపీ ఇదే పేరుతో వ్యక్తిగత వ్యయానికి ప్రజాధనాన్ని ఖర్చుచేసిందని విమర్శించారు. దీనిని మూల ధన వ్యయం ఎలా అంటారో తెలియదన్నారు.మంత్రి ఏమన్నారంటే..గతంలో ఎన్నడూ లేని విధంగా క్యాపిటల్ ఎక్స్ పెడించర్ గురించి ఎక్కువగా చర్చ జరుగుతోంది. క్యాపిటల్ ఎక్స్ పెడించర్ అంటే ఏంటనేది సామాన్యుని భాషలో చెప్పాలంటే.. ఒక రైతు భూమి కొనడం క్యాపిటల్ ఎక్స్ పెడించర్. ఆ భూమిని సాగు చేసుకోవడానికి అవసరమైన బావి తవ్వడం.. బోరు వేయడం



క్యాపిటల్ ఎక్స్ పెడించర్. సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు వంటి వాటిపై ఖర్చు చేస్తే.. తిరిగి అవి ఆదాయాన్ని కల్పిస్తాయి. ఇదే నిజమైన మూలధన వ్యయ లక్ష్యంఅని మంత్రి వివరించారు.మూల ధన వ్యయానికి ప్రధాన ఉదాహరణ పట్టిసీమ ప్రాజెక్టేనని మంత్రి చెప్పారు. 1600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. కట్టిన పట్టిసీమ ప్రాజెక్టు ఈ రాష్ట్ర రైతాంగానికి ఐదేళ్లల్లో 44 వేల కోట్ల రూపాయలను సంపా దించే అవకాశాన్ని కల్పించిందని వివరించారు. అయితే.. వైసీపీ హయాంలో మూల ధన వ్యయం అంటే.. వందల కోట్లతో సముద్ర తీరాన ప్యాలెస్సులు(రుషి కొండపై) కట్టుకోవడంగా మార్చేశారని ఆక్షేపించారు.అంతేకాదు.. సర్వే రాళ్లపై బొమ్మల(జగన్) కోసం రూ.650 కోట్లు తగలపెట్టారని.. కానీ ఇది.. ప్రజలకు ఉపయోగపడే క్యాపిటల్ ఎక్స్ పెడించర్ కాదని పయ్యావుల విమర్శించారు.

# అద్భుతంగా, కాకతీయుల కీర్తికి సాక్షిగా వరంగల్ రైల్వేస్టేషన్.. ప్రైడ్ ఆఫ్ అమృత్ భారత్!

**వరంగల్:**భారతీయ రైల్వే ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలన్న ఉద్దేశంతో అమృత్ భారత పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ల పునర్ అభివృద్ధి పనులు చేస్తూ దేశవ్యాప్తంగా చాలా రైల్వేస్టేషన్లో అధునాతన వసతులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40రైల్వే స్టేషన్ లను 2,737 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో ప్రయాణికులకు సౌకర్యాలను అందించడానికి రైల్వే ఆధునికీకరణ పనులను చేస్తుంది.రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులుఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ రైల్వే స్టేషన్ ను కూడా ఆధునీకరించడానికి యుద్ధ ప్రాతిపదికన పనులను చేస్తుంది. దాదాపు వరంగల్ రైల్వే స్టేషన్ పనులు సగానికి పైగా పూర్తయ్యాయని చెప్పాలి. ఓరుగల్లు జిల్లాకు ఉన్న గొప్ప చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియజేసేలా అద్భుతమైన నిర్మాణాలతో ఆధునిక సౌకర్యాలతో రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ



పనులను చేపట్టింది.ఈ పనులలో భాగంగా కాకతీయ వాస్తు శిల్పం నుండి ప్రేరణ పొంది కాకతీయ కీర్తి తోరణాన్ని ప్రతిబింబిస్తూ రైల్వే స్టేషన్ ఎంట్రన్స్ రూపొందించారు. స్టేషన్ భవనం ముఖద్వారాన్ని అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యం కోసం 12 మీటర్లు వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేశారు. అంతేకాదు మూడు లిఫ్టులు, నాలుగు ఎస్కలేటర్లను ఏర్పాటు చేశారు.గొప్ప అనుభూతి కలిగించేలా వరంగల్ రైల్వే స్టేషన్‌ప్లాట్ఫామ్ ల వద్ద కూడా మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నారు. రైల్వే స్టేషన్ గోడలు, టాయిలెట్స్ అందమైన రంగులతో తీర్చిదిద్దారు. వెయిటింగ్ హాల్ తో పాటు రైల్వే స్టేషన్ ఆవరణలో పచ్చదనాన్ని పెంచడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రైల్వే స్టేషన్ అంటే ఒక ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని కలిగించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటివరకు 50 శాతం పనులు పూర్తి కాగా, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ పనులను పూర్తి చేయాలని రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది.ఇదిలా ఉంటే వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ప్రధాన ప్రాంతాలకు నిత్యం రైళ్ళు తిరుగుతూ ఉంటాయి.వరంగల్ రైల్వే స్టేషన్ చాలా స్పెషల్‌భారతదేశంలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ ఉన్న వరంగల్ రైల్వే స్టేషన్ కు చాలా ప్రాధాన్యత ఉంది . ఇది భారీ సంఖ్యలోనే ప్రయాణికులకు సేవలను అందిస్తుంది. కాజీపేట విజయవాడ సెక్షన్ లో ఉన్న ఈ రైల్వే స్టేషన్ 41.09 కోట్ల వార్షిక ఆదాయంతో రోజుకు దాదాపు 32 వేల మంది ప్రయాణికుల రాకపోకలతో సేవలను అందిస్తుంది. అటువంటి రైల్వే స్టేషన్ శోభాయమానంగా అమృత్ భారత్ పథకంలో భాగంగా తీర్చిదిద్దబడుతుంది.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో హాస్టల్ సిబ్బంది నిర్వాకం.. అన్నదానం వద్దకు వెళ్లి తినాలని హుకుం

**నాగర్‌కర్నూల్ :**అది ఒక ఎస్టీ బాలుర వసతి గృహం. సాధారణంగా హాస్టల్స్ లో పరిస్థితులు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. అయితే ఈసారి మాత్రం ఘన కార్యానికి ఒడిగట్టారు హాస్టల్ సిబ్బంది. దాదాపు 380 మంది విద్యార్థులు ఉన్న ఆ హాస్టల్ లో శివరాత్రి సందర్భంగా 180 మంది తమ స్వగ్రామాలకు వెళ్ళగా.. 200 మంది మాత్రమే హాస్టల్ లో ఉన్నారు. అయితే ఆ 200 మందికి అన్నం వండకుండా శివరాత్రి సందర్భంగా గుడి దగ్గరకు వెళ్లి అన్నదానం వద్ద తినాలని సూచించారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ దారుణ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం కొండనాగులలో చోటు చేసుకుంది.హాస్టల్ లో ఉన్న 200 మంది విద్యార్థులకు బుధవారం నాడు ఉదయం అల్పాహారంగా అన్నం, చారు వడ్డించారు. అంతా వరకు బాగానే ఉన్న మధ్యాహ్నం, రాత్రి భోజనం కోసం దేవాలయం వద్దకు వెళ్లి అన్నదానం వద్ద తినాలని హుకుం జారీ చేశారు. హాస్టల్ కి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడిబండ శివాలయంలో మధ్యాహ్నం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి వెళ్లాలని.. రాత్రికి వీరంరాజుపల్లి రోడ్డులోని గంగమ్మ దేవాలయం వద్ద పెట్టే భోజనం తినాలని విద్యార్థులకు చెప్పి వంట చేయడం మానేశారు.అయితే విధిలేక ఆలయాల



వద్దకు వెళ్లిన విద్యార్థులకు చేదు అనుభవమే ఎదురైంది. భక్తులు తిన్నాకే తినాలని ఆలయ నిర్వాహకులు చెప్పడంతో విద్యార్థులకు షాక్ తగిలింది. భక్తులు తినే వరకు ఆగి కొందరు పెట్టింది తినగా... సగం మందికి పైగా విద్యార్థులు తినకుండా మిగిలిపోయినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఉదయం పాఠశాలలో విద్యార్థులు నీరసంగా కనిపించడంతో ఉపాధ్యాయులు ఆరా తీయడంతో విషయం బయటపడింది.200 మంది విద్యార్థులు హాస్టల్ లో ఉన్నప్పుడు భోజనం వండకుండా.. అన్నదానం వద్ద తినమని పంపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భోజనం కోసం కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి విద్యార్థులను నడుచుకుంటూ వెళ్లాలని చెప్పడమేంటని ఫైర్ అవుతున్నారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# శుభవార్త.. ఇకపై రైల్వేస్టేషన్లలో తెలంగాణా ఉత్పత్తులు, వారికి పండుగే!

**ఖమ్మం:**తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలో పనిచేస్తున్న మహిళలకు ఊతమిచ్చేందుకు సిద్ధమైంది. స్వయం సహాయక బృందాలలో ఉండే మహిళలు ఉపాధి పొందే లాగా సరికొత్త నిర్ణయాన్ని తీసుకుంది. త్వరలో రానున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కానుకగా మహిళలకు శుభవార్త చెప్పింది తెలంగాణ ప్రభుత్వం.తెలంగాణా మహిళలకు శుభవార్తతెలంగాణ రాష్ట్రంలోని రైల్వే స్టేషన్లలో మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. మొదటి విడతలో 14మహిళా స్టాల్స్ ను, రెండవ విడతలో 36మహిళా స్టాళ్లను ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. తెలంగాణ రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడం కోసం సచివాలయం, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలలో మహిళా ఉత్పత్తుల స్టాల్స్ ను ఏర్పాటు చేసి కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.రైల్వే స్టేషన్ లలో మహిళా స్టాల్స్ ఏర్పాటుకు మంత్రి సీతక్క ఆదేశంతాజాగా రైల్వే స్టేషన్లలో కూడా వీటిని ఏర్పాటు చేసి రైలు ప్రయాణికులకు తెలంగాణ ఇంటి వంటలు రుచి



చూపించాలని, మహిళల ద్వారా తయారవుతున్న అనేక చేనేత ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు స్టాల్స్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. తెలంగా ణాలో ఈ రైల్వే స్టేషన్ లలో స్టాల్స్‌రైల్వే శాఖ అధికారులతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో దివ్య దేవరాజన్ సంప్రదింపులు జరిపారు. రైల్వే శాఖ అధికారులు కూడా అనుమతి ఇవ్వడంతో ప్రాథమికంగా త్వరలో కొన్ని స్టేషన్లో వీటిని ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ లో పిండి వంటల ఉత్పత్తులను స్టాల్స్ పెట్టనున్నారు. ఖమ్మంలోనూ, సిర్పూర్ లోను పిండి వంటల ఉత్పత్తులు, భద్రాచలంలో పచ్చళ్ళు, వరంగల్లో చిరుధాన్యాలు, కరీంనగర్ లో చిరుధాన్యాల ఉత్పత్తులు, ఘనపూర్లో చేతి ఉత్పత్తుల స్టాల్స్ పెట్టనున్నారు.తెలంగాణా ఉత్పత్తుల ఖ్యాతి దేశానికి తెలిసేలా ప్లాన్‌శంకర్పల్లి లో జూట్, క్లాత్ బ్యాగ్ లు, చర్లపల్లి లో మట్టి కప్పులు, నీళ్ల సీసాలు, కడాయిలు వంటి ఉత్పత్తులు జనగామలో టవల్స్, చేతిరుమాళ్ళు, పోచంపల్లిలో చేనేత ఉత్పత్తులు, వికారాబాద్ లో గాజులు, పూసలు, హారాల ఉత్పత్తులు స్టాల్స్ పెట్టనున్నారు. ఇక ఈ స్టాల్స్ ద్వారా రైలు ప్రయాణికులకు వీటిని అందించగలడం మాత్రమే కాకుండా తెలంగాణ ఉత్పత్తుల యొక్క ఖ్యాతి దేశ ప్రజలు అందరికీ తెలిసే అవకాశం ఉంటుంది.మహిళలకు స్వయం ఉపాధివివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడ మహిళా సంఘాల ఉత్పత్తులకు ఆర్డర్లు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. తద్వారా మహిళల ఆదాయం కూడా పెరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఏది ఏమైనా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభవార్త చెప్పనున్న తెలంగాణ ప్రభుత్వం రైల్వే స్టేషన్లో తెలంగాణ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చి అండగా ఉండాలని నిర్ణయించింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రంగంలో దిగిన దక్షిణ మధ్య రైల్వే



**శ్రీశైలం:**శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగంలో చిక్కుకుపోయిన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మొత్తం ఎనిమిది మంది ఉద్యోగులను సురక్షితంగా బయటికి తీసుకుని రావడానికి గత ఆరు రోజులుగా నిరంతరాయంగా శ్రమిస్తోన్నారు నిపుణులు. సంఘటన స్థలానికి చేరుకోవడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గిస్తోన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు ఈ పనుల గురించి ఆరా తీస్తోన్నారు. స్వయంగా ఎస్ఎల్‌బీసీ వద్ద మకాం వేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షిస్తోన్నారు. రెండు రోజుల్లో సహాయక చర్యలను పూర్తి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సహాయక చర్యల్లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు సైతం రంగంలోకి దిగారు. ప్రత్యేకంగా నిపుణులు ఇందులో పాల్గొంటోన్నారు. మెటల్ కట్టింగ్‌లో అపారమైన అనుభవం ఉన్న ఉద్యోగులు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటోన్నారు. ప్లాస్మా కట్టర్, బ్రోకో కటింగ్ మెషిన్ వంటి పరికరాలను ఉపయోగించి భారీ లోహాలను కత్తిరించడంలో వారికి ఎంతో నైపుణ్యం ఉంది. సహాయక చర్యలకు ఆటంకంగా పరిణమిస్తోన్న ఇనుము, ఉక్కు ఇతర మెటల్ పరికరాలను తొలగించడం, వాటిని కట్టింగ్ చేయడంలో అనుభవం ఉన్న నిపుణుల బృందాన్ని ఎల్ఎల్‌బీసీ సొరంగం వద్దకు పంపించినట్లు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి ఏ శ్రీధర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తి మేరకు తాము ఈ సహాయక చర్యల్లో భాగస్వామ్యులైనట్లు చెప్పారు.మొత్తం రెండు టీమ్‌లు రంగంలోకి దిగాయి. ఇందులో ఒక టీమ్‌కు దక్షణ మధ్య రైల్వే డివిజినల్ మెకానికల్ ఇంజినీర్ ఎస్ మురళి సారథ్యాన్ని వపి-ాస్తోన్నారు. ఇందులో- ఒక సీనియర్ ఇంజినీర్, 13 మంది వెల్డర్లు, ఇద్దరు టెక్నీషియన్లు ఉన్నా రు. వీరందరూ కూడా సికింద్రాబాద్, లల్లాగూడ, రాయనపాడు వర్క్‌షాప్‌లకు చెందిన ఉద్యోగులు.

# ఏపీ బడ్జెట్ లో ఉద్యోగులకు దక్కిందేంటి

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. రూ 3.22 లక్షల కోట్ల భారీ అంచనాలతో బడ్జెట్ ను ప్రతిపాదించింది. పలు కీలక రంగాలకు కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇచ్చింది. సూపర్ సిక్స్ పథకాల్లో రెండింటి అమలు దిశగా నిధులు కేటాయించింది. ఇక, గత ప్రభుత్వంలో ఆర్దిక లోపాలు.. వ్యవస్థల నిర్వహణలో వైఫల్యాల గురించి ఆర్దిక మంత్రి పయ్యావుల తన ప్రసంగంలో వివరించారు. తమ ప్రభుత్వ లక్ష్యాలను స్పష్టం చేసారు. ఈ బడ్జెట్ పైన ప్రభుత్వ ఉద్యోగులు ఆశతో చూసారు. మరి.. ఈ బడ్జెట్ లో ఉద్యోగులకు దక్కిందేంటి.బడ్జెట్ ప్రసంగంలోఆర్దిక మంత్రి పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్రంలో ఆర్దిక పరిస్థితిని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్దిక నిర్వహణ లో జరిగిన లోపాలను ప్రస్తావించారు. 1995 లో నాడు చంద్రబాబు సీఎం అయిన సమయంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని గుర్తు చేసారు. ఏపీలో గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు సరిగ్గా చెల్లించలేదని చెప్పుకొచ్చారు. తాము అధికారం లోకి వచ్చిన తరువాత ఒక్కొక్కటి సరి చేసుకుంటూ ఆర్దిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని సభ లో వివరించారు. ఈ సమస్యలతో బడ్జెట్ ప్రవేశ పెట్టటం కూడా కష్టమేనని వ్యాఖ్యానించారు. కాగా, తొలి సారి మూడు లక్షల కోట్లకు పైగా అంచనాలతో బడ్జెట్ ను ప్రతిపాదించారు.



ఉద్యోగుల ఆశలపైఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొమ్మిది నెలలకు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతుండటంతో తమకు సంబంధించిన అంశాల పైన స్పష్టత వస్తుందని ప్రభుత్వ ఉద్యోగులు ఆశించారు. రాష్ట్ర ఆర్దిక పరిస్థితి కారణంగా పీఆర్సీతో సహా.. పెండింగ్ బకాయిలు.. అదే విధంగా రావాల్సిన డీఏల పైన ఉద్యోగులు ఒత్తిడి చేయలేదు. ఈ బడ్జెట్ లో ఉద్యోగుల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటారనే అంచనాతో ఉద్యోగులు కనిపించారు. జగన్ 2024 ఎన్నికల ముందు పీఆర్సీ కమిషన్ ప్రకటించారు. ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పీఆర్సీ కమిష నర్ రాజీనామా చేసారు. కొత్త పీఆర్సీ ఏర్పాటు కాలేదు. ఇక.. ఈ బడ్జెట్ లో తమకు అనుకూలంగా ప్రకటనలు ఉంటాయని ఉద్యోగులు నిరీక్షించినా ఫలితం కనిపించలేదు.బడ్జెట్ లో ఆర్దిక మంత్రి ప్రధానంగా తాము ఏ రకంగా ఆర్దిక వ్యవస్థను సరి దిద్దుతున్నామనే అంశం వివరించటానికే ప్రాధాన్యత ఇచ్చారు. డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించామని వెల్లడించారు. నిరుద్యోగ భృతిపై స్పష్టమైన ప్రకటన జారీ చేస్తారని భావించినా.. ఆ ఊసే లేదు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను వివరించారు. ఉద్యోగులకు సంబంధించి ప్రత్యేకం గా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఉద్యోగులు ప్రభుత్వంతో తాము చర్చలు చేస్తామని.. తమకు రావాల్సిన అంశాలను దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యో గాల నోటిఫికేషన్లు - భర్తీ గురించి ప్రస్తావన లేదు. దీంతో, బడ్జెట్ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# జగన్ కంటే డబుల్ ఇస్తామని చెప్పి..



**అమరావతి:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూ టమి ప్రభుత్వం.. ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ ఘాటు విమర్శలు సంధించింది. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరేలా కనిపించట్లేదని పేర్కొంది.ఈ బడ్జెట్‌పై తాజాగా వైఎస్ ఆర్సీపీ శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై పలు విమర్శనాస్త్రాలను సంధించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె బడ్జెట్ కేటాయింపులపై మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్ రాష్ట్ర ప్రజలను పూర్తిగా నిరాశపరిచిందని అన్నారు.గత బడ్జెట్‌లో కూడా చంద్రబాబు- పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిందని వరుద కళ్యాణి గుర్తు చేశారు. నమ్మి ఓట్లు వేస్తే ఇంత దారుణంగా మోసం చేస్తారా అంటూ ఆమె ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ కంటే డబుల్ ఇస్తామని ఎన్నికల్లో నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మహిళలను నిలువునా మోసం చేశారని ఆరోపించారు.మహిళా శక్తికి నిధులు కేటాయించామని హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత గత బడ్జెట్‌లోనే చెప్పారని అన్నారు. నెలకు 1,500 రూపాయలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదంటూ వరుద కళ్యాణి నిప్పులు చెరిగారు. నిరుద్యోగ భృతికి కేటాయింపులు లేవని, ఉచిత బస్సు ఊసే లేదని ధ్వజమెత్తారు.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు నిధుల కేటాయింపుల్లో భారీగా కోత విధించారని వరుదు కళ్యాణి తప్పుపట్టారు.

# గోరంట్ల మాధవ్ కు మరో షాక్ అంతర్యుద్ధం వార్నింగ్ ఎఫెక్ట్

**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎంపీగా పనిచేసిన మాజీ సీఐ గోరంట్ల మాధవ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలతో చిక్కుల్లో పడ్డారు. ఇప్పటికే ఆయనపై అత్యాచార బాధితురాలి పేరు బయటపెట్టారంటూ విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. అదే సమయంలో ఆయన చేసిన మరో కామెంట్స్ మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి. దీంతో మరో కేసు నమోదుకు అనంతపురం పోలీసులు సిద్ధమవుతున్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో రేప్ కు గురైన బాధితుల పేర్లు బయటపెట్టారంటూ ఆయనపై అప్పటి మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు అయింది.



# జగన్ కి నో పవర్ విజయమ్మ పవర్ ఫుల్ స్టేట్మెంట్ !

**గుంటూరు :**వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ విషయంలో ఆయన సొంత తల్లి వైఎస్ విజయమ్మ సంచలనమైన స్టేట్మెంట్ నే ఇచ్చారు. జగన్ కి నో పవర్ అని ఒక్క మాటలో తేల్చేశారు. ఇంతకీ ఏ సందర్భంలో ఎందుకు ఆమె ఈ విధంగా అన్నారు అన్నది చూస్తే కనుక ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న సరస్వతి పవర్ ల్యాండ్స్ కి సంబంధించిన వివాదం ఎన్సీఎల్టీలోలో న్యాయ విచారణకు వచ్చిన సంగతి విధితమే.తాను సరస్వతి పవర్ ల్యాండ్స్ లో షేర్లను తన చెల్లెలు వైఎస్ షర్మిలకు ప్రేమతో సరస్వతి పవర్ లో రాసిచ్చానని ఇప్పుడు తనకు ఆమెపైన ఎలాంటి ప్రేమ లేదని అందుకే తన కంపెనీ షేర్లు మొత్తం వెనక్కి ఇస్తూ తన పేరిట బదిలీ చేయాలని కోరుతూ వైఎస్ జగన్ ఎన్సీఎల్టీలో పిటిషన్ వేశారు.దీని మీద విచారణ జరుగుతోంది. ఇక వైఎస్ విజయమ్మ ఈ కేసులో తన తరఫున దాఖలు చేసిన అఫిడవిట్ లో కుమారుడు జగన్ మీద అలాగే కోడలు భారతి మీద కూడా విమర్శలు చేసినట్లుగా చెబుతున్నారు. అసలు సరస్వతి పవర్ ల్యాండ్స్ అన్న కంపెనీ తనదేనని విజయమ్మ అఫిడవిట్ లో పేర్కొనడం విశేషం. అంతే కాదు అందులో జగన్ కి కానీ భారతికి కానీ ఎలాంటి వాటాలు కానీ అధికారం కానీ లేనే లేవని ఆమె స్పష్టంగా ప్రకటించారు.మొత్తం షేర్లు తన పేరిట బదిలీ అయ్యాయని అందువల్ల కంపెనీ తనదని ఆమె వాదిస్తూ ఈ అఫిడవిట్ వేశారు ఏ మాత్రం అధికారం అర్హత లేని జగన్ పిటిషన్ ఎలా వేస్తారని



ఆమె ప్రశ్నించారు. అందువల్ల ఆ పిటిషనే అనర్హమైనది అని ఆమె అంటున్నారు.ఇక చూసుకుంటే ఈ మొత్తం వ్యవహారంలో షర్మిలను అనవసరంగా లాగుతున్నారని విజయమ్మ జగన్ భారతీల మీద ఆరోపణలు చేశారు. అలాగే ఎన్సీఎల్టీని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె ఆరోపించడం విశేషం. జగన్ షర్మిలల మధ్య ఆస్తుల తగదా ఉంటే మధ్యలో తనను తెచ్చి కోర్టులో నిలబెట్టారని విజయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఏ తల్లికీ ఇటువంటి పరిస్థితి రాకూడదని ఆమె వాపోయారు. తాను ఉన్న ఈ నిస్సహాయ స్థితికి ఆమె తీవ్ర ఆవేదన చెందారు. ఈ రకమైన పరిస్థితిని తీసుకుని రావడం జగన్ కి భారతికి తగదని ఆమె అఫిడవిట్ లో పేర్కొన్నారు.ఇక సరస్వతి ల్యాండ్ పవర్స్ లో తనకు వచ్చిన వాటాలు అన్నీ చట్టబధమైనవి అని ఆమె స్పష్టం చేశారు. అటువంటిది ఇందులోని వాటాలను షర్మిల భవిష్యత్తు కోసం ఇచ్చాను అని జగన్ చెప్పడం అబద్ధమని ఆమె అఫిడవిట్ లో గట్టిగా చెప్పారు. ఇక సరస్వతి పవర్ కంపెనీలో తనకే మొత్తం 99.75 శాతం వాటాలు ఉన్నాయని జగన్ కి కానీ భారతికి కానీ వాటాలే లేవని ఆమె స్పష్టం చేశారు.మరో వైపు చూస్తే గతంలో జగన్ ఈ విషయం మీద కేసు వేసినపుడు షర్మిలకు అప్పట్లో ఒక అన్నగా అభిమానంతోనే సరస్వతి పవర్ రాసిచ్చానని అయితే ఆమె తన అభిమానాన్ని కోల్పోయారని ఆయన కేసు వేస్తూ కోర్టుకు నివేదించారు. అందుకే తన కంపెనీ తనకు ఇప్పించాలని జగన్ ఎన్సీఎల్టీలో పిటిషన్ వేశారు. అంతే కాదు ఇదంతా తన కుటుంబంలో జరిగిన ఓ ఎంవోయూ ఆధారంగానే తన తల్లి విజయమ్మ పేరుతో ఉన్న వాటాలను బదిలీ చేసినట్లుగా చెప్పారు. కానీ అనధికారికంగా తన తల్లి వాటాలను బదిలీ చేశారని జగన్ ఆరోపించారు.మొత్తం మీద చూస్తే ఈ వివాదం ఆసక్తిని కలిగిస్తోంది. తల్లి చెల్లెలు మీద కోర్టుకు జగన్ వెళ్ళారని ఆయనకు రక్త బంధాలు లేవని ఒక వైపు ప్రత్యర్థి పార్టీలు విమర్శిస్తున్న నేపథ్యం ఉంది. మరో వైపు పీసీసీ ఏపీ చీఫ్ హోదాలో షర్మిల సైతం జగన్ మీద విమర్శలు చేస్తున్నారు. ఇపుడు ఎన్సీఎల్టీలో వేసిన పిటిషన్ లో విజయమ్మ ఏకంగా కుమారుడు జగన్ మీద కోడలు మీద తీవ్ర వ్యాఖ్యలే చేయడం సంచలనం రేపుతోంది. దీని మీద అంతా చర్చకు ఆస్కారం ఏర్పడుతోంది. చూడాలి మరి ఈ కేసు ఏ మలుపు తిరుగుతుందో.

# ఆలపాటి-లక్ష్మణరావు.. గెలుపు గుర్రం ఎవరు ..!



**గుంటూరు, కృష్ణా జిల్లా:**పైకి ప్రశాంతమైన ప్రచారం.. కానీ అంతర్గతంగా నాయకుల మధ్య ఉత్కంఠ! కూటమి పార్టీల్లోనూ ఏ నాయకుడు ఎవరికి సహకరిస్తున్నాడన్న చర్చ!! గ్రాడ్యుయేట్ ఓటరు ఎలాంటి తీర్పు ఇస్తాడోనన్న ఆసక్తి! వెరసి.. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. చివరి దశలో ఉత్కంఠకు గురి చేశాయి. ఆఖరుకు ప్రశాంతంగా ముగిశాయి. ఎత్తులు.. పై ఎత్తులు.. సాధారణ ఎన్నికల్లో ఉన్నట్టుగానే.. ఈ ఎన్నికల్లోనూ స్పష్టంగా కనిపించాయి.దీనిలో ఎవరూ తక్కువ కాదన్నట్టుగానే ఎన్నికల ప్రచారం కూడా జరిగింది. మొత్తంగా.. ఉమ్మడి రెండు జిల్లాల్లో 3.47 లక్షల మంది ఓటర్లు ఇక్కడ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నుకున్నారు. సాయంత్రం 4గంటల తర్వాత కూడా.. లైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అయితే.. గతానికి భిన్నంగా ఇక్కడ ఓటింగ్ శాతం తగ్గిందని పార్టీలు అంచనా వేస్తున్నాయి. ఇక, బరిలో 25 మంది ఉన్నప్పటికీ.. ప్రధాన పోటీ మాత్రం ఇద్దరి మధ్యే సాగింది.కూటమి బలపరచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ తరఫున మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుల మధ్యే హోరా హోరీగా సాగింది. ఇద్దరూ కూడా ఉద్ధండులే కావడం గమనార్హం. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆలపాటి ఒకసారి మంత్రిగా కూడా పనిచేశారు. ఈయనకు కూటమి నేతల సహకారం ఉంది. ఇక, కేఎస్ లక్ష్మణరావు.. మూడుసార్లు ఎమ్మెల్సీగా గతంలో విజయం దక్కించుకున్నా రు. ఈయనకు కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో మంచి పేరుంది.పైగా.. వైసీపీ మద్దతు ప్రకటించింది. దీంతో ఆలపాటి-లక్ష్మణరావుల మధ్య ఈ ఎన్నిక అత్యంత ఉత్కంఠ గా మారింది. తుది ఎన్నికల పోలింగ్ అంచనాను బట్టి 66 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపా రు. ఇది కూడా.. ఉమ్మడి కృష్ణాలోనే ఎక్కువగా పోలింగ్ నమోదైంది. దీనిని బట్టి.. ఆలపాటికి మొగ్గు ఎక్కువగా ఉంటుందన్న అంచనాలు వస్తున్నాయి. కేఎస్ లక్ష్మణరావుకు వైసీపీ మద్దతు ప్రకటించనంత వరకు బాగానే ఉందని.. వైసీపీ ఎంట్రీతో కొంత డ్యామేజీ జరిగిందన్న చర్చ నడుస్తోంది. అయినప్పటికీ ఉద్యోగ వర్గాలు.. కేఎస్‌కు అనుకూలంగానే ఉన్నట్టు తెలిసింది. హోరా హోరీగా సాగిన ఈ పోరులో .అవకాశం ఉంది.

# ఏపీ వార్షిక బడ్జెట్ లో కీలక కేటాయింపులు ఇవే.. మంత్రి షాకింగ్ కామెంట్స్!

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 2025-26 వార్షిక బడ్జెట్ కు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్గ భేటీ జరగగా.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ పత్రాలు అందజేశారు. అనంతరం.. మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో.. బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.అవును... 2025-26 వార్షిక బడ్జెట్ కు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అనంతరం.. శాసనసభలో వార్షిక బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా... రూ.3.22 లక్షల కోట్లతో ఆయన ఈ బడ్జెట్ ను సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా... బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు కేటాయించారు.ఇదే సమయంలో... అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, పోలవరం ప్రాజెక్ట్ కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. ఇదే సమయంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలయ్యేలా తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు కేటాయించడం గమనార్హం. అదేవిధంగా.. ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమానికి భారీగానే కేటాయింపులు చేశారు!ఈ సందర్భంగా స్పందించిన మంత్రి పయ్యవుల కేశవ్... రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామని.. ప్రజల ఆకాంక్షల మేరకు అక్కడ పనులు పెద్ద ఎత్తున చేపడతామని చెప్పారు. వైసీపీ హయాంలో అన్ని



వ్యవస్థలు విధ్వంసం అయిపోయాయని.. ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ముఖ్యంగా రూపాయి అప్పు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందని.. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ కూడా స్పష్టం చేసిందన్నారు. ఒకవైపు అప్పటి కే గుట్టలుగా పేరుకుపోయిన అప్పులు.. మరోవై పు.. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం. ఇలాంటి సమయంలో కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. అత్యంత విపత్కర పరిస్థితిలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై అంతర్మథనం చెందారన్నారు. అయితే.. అమెరికా వేసిన అణుబాంబుల ధాటికి మసైపోయిన హరోషిమా లేచి నిలబడినట్టుగా.. ఏపీని నిలబెట్టాలని హిరోషిమాను స్ఫూర్తిగా తీసుకుని పనిచేసినట్టు మంత్రి వివరించారు తాజాగా ఏపీ అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను మంత్రి ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయా పద్దులను వివరిస్తూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. పంచాయతీల అధికారాలను కేంద్రీకృతం చేసి.. పంచాయతీ సర్పంచులను బిచ్చగాళ్లుగా మార్చిందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వం ప్రశాంతతను దూరం చేసి.. ప్రజలను భయం గుప్పిట్లోకి నెట్టిందన్న మంత్రి పయ్యావుల.. తాము రాగానే శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ పోలీసు వ్యవస్థను గాడిలో పెడుతున్నామన్నా రు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు %-%బ్రాండ్ ఏపీ%-% నినాదంతో పెట్టుబడులను దూసుకువచ్చే ప్రయత్నంలో సఫలమైనట్టు తెలిపారు. ఇప్పటికే అనేక కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయని, భవిష్యత్తులోనూ అనేక కంపెనీలు రానున్నాయని వివరించారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్లు పెరిగిపోయాయని.. అదేసమయంలో వైసీపీ హయాంలో పారిశ్రామిక వేత్తలువెళ్లిపోవడంతో పారిశ్రామిక డ్రాపౌట్లు కూడా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు సభకు డ్రాపౌట్ ద్వారా.. వైసీపీ తర్వలోనే ప్రజా జీవితం నుంచికూడా డ్రాపౌట్ అయ్యే రోజు త్వరలోనే ఉందని పయ్యావుల వ్యాఖ్యానించారు. చెత్తపన్ను రద్దు చేయడంతోపాటు.. పంచాయతీలకు ఏప్రిల్ 1 నుంచిసంపూర్ణ అధికారాలు ఇవ్వనున్నట్టు చెప్పారు.
ఈ సందర్భంగా... ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో మహారాష్ట్రకు ముంబై, తెలంగాణకు హైదరాబాద్ నగరాల మదిరిగా, వాటికి సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

# రఘువర్మకే పట్టం.. కూటమి సక్సెస్ అయ్యిందా..!

**ఉత్తరాంధ్ర:**ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్(ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) తరఫున పోటీలో నిలిచిన పాకాలపాటి రఘువర్మ విజయం దక్కించుకుంటారన్న సంకేతాలు వస్తున్నాయి. పోలింగ్ అనంతరం.. జరిగిన సర్వేలో మెజారిటీ ఉపాధ్యాయ ఓటర్లు.. ఆయనకే అనుకూలంగా వ్యాఖ్యానించారు. ఇక, ఈ పోటీలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు పీఆర్టీయూ తరఫున పోటీ చేస్తున్నారు.అదేవిధంగా మరో ముఖ్య నేత కోరెడ్ల విజయగౌరి యూటీఎఫ్ నుంచి బరిలో ఉన్నారు. మరో ఏడుగురు స్వంతంత్రులుగా కూడా పోటీ చేస్తున్నా.. ప్రధాన పోటీ మాత్రం ఈ ముగ్గురి మధ్యే



కొనసాగింది. అయితే.. చివరి నాలుగు రోజులు మాత్రం కూటమిమద్దతో రఘువర్మకు సానుకూల సంకేతాలు వచ్చాయి. మంత్రు లు, నాయకులు కూడా ఆయనకు అనుకలంగా ప్రచారం దుమ్మురేపారు. ఒకవైపు సోషల్ మీడియాలోనూ.. మరో వైపు క్షేత్రస్థాయిలోనూ పర్యటించిన నాయకులు రఘువర్మకు అనుకూలంగా చక్రం తిప్పారు.ఇక, ఓటింగ్ విషయానికి వస్తే.. గురువారం ఉదయం 8గంటలకు ప్రారం భమైన పోలింగ్ మధ్యాహ్నాన్ని బాగానే పుంజకుంది. మధ్యాహ్నం 2 గంటల సమయానికే 86 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు చెప్పారు.

# పెళ్లిళ్లలో ప్రీ వెడ్డింగ్ షూట్, డీజే నిషేధం సంప్రదాయానికి పట్టం!



**ఆదిలాబాద్ :**పెళ్లి అనేది రెండు మనసుల మధ్యన మాత్రమే కాదు.. రెండు కుటుంబాల మధ్యన కూడ అనుబంధాన్ని పెంచే పవిత్ర మైన బంధం. అయితే ఆధునికత పెరిగిన కొద్దీ వివాహ వేడుకల్లో పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఎక్కువైంది. ఫోటోషూట్లు, డీజే డాన్సులు, హల్దీ వంటి పాశ్చాత్య కార్య్ర కమాలు పెళ్లిళ్లలో విస్తృతంగా చోటు చేసుకు న్నాయి. అయితే తెలంగాణలోని ఆదిలా బాద్ జిల్లా ఉట్నూర్ మండలానికి చెందిన శ్యాం నాయక్ తండా వాసులు తమ సంప్రదాయాలను కాపాడుకునేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు.– సంస్కృతిని పరిరక్షించేందుకు కీలక నిర్ణయంశివరాత్రి సందర్భంగా గ్రామస్థులు సమావేశమై, తమ ఆచారాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ వివాహ వేడుకల్లో కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించారు. అందులో ముఖ్యంగా ప్రీ వెడ్డింగ్ షూట్, డీజే మ్యూజిక్, హల్దీ వంటి పాశ్చాత్య సంస్కృతికి చెందిన కార్యక్రమాలను పూర్తిగా నిషేధించారు. ఈ నిర్ణయం గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఏకగ్రీవంగా తీసుకోవడం విశేషం.– సాంప్రదాయ పద్ధతిలోనే పెళ్లి వేడుకలుశ్యాం నాయక్ తండా వాసులు తమ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ, పెళ్లి వేడుకలను సంప్రదాయరీతిలో జరుపుకోవాలని నిర్ణయించారు. వధువు, వరుడు తమ కుటుంబ పెద్దల ఆశీస్సులతో, సంప్రదాయ దుస్తుల్లో, గ్రామ పెద్దల సమక్షంలో వివాహ బంధాన్ని గౌరవంగా కొనసాగించాలని తీర్మానించారు. ఆధ్యాత్మికతకు ప్రాముఖ్యత ఇస్తూ, సంగీత బండ్ కాకుండా సంప్రదాయ బృందాలతో పెళ్లి వేడుకలు జరపాలని నిర్ణయించారు.– తరం మారినా, సంప్రదాయం మారకూడదుఆధునికత పెరుగుతున్నా, మాతృసంస్కృతిని మరిచిపోవద్దని గ్రామస్థులు నొక్కిచెప్పారు. ఈ నిర్ణయం తండా యువతకు కూడా నచ్చింది. ఈ విధంగా తరం మారినా, తమ పూర్వీకుల సంప్రదాయాలను కొనసాగిస్తూ, కొత్త తరం పిల్లలకు సాంప్రదాయ విలువలను నేర్పించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామ పెద్దలు తెలిపారు.– సాంప్రదాయాలకు ప్రాధాన్యంఈ నిర్ణయం ద్వారా పెళ్లిళ్లు అంత పాశ్చాత్యబద్ధంగా కాకుండా, సాంప్రదాయబద్ధంగా జరిపే అవకాశం కలుగుతుంది. డీజే మ్యూజిక్ వల్ల కలిగే శబ్ద కాలుష్యం తగ్గటమే కాకుండా, ఆర్థిక వ్యయం కూడా తగ్గుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు.సంస్కృతి కాపాడుకోవాలన్న సంకల్పంతో ఆదిలాబాద్ జిల్లా శ్యాం నాయక్ తండా వాసుల నిర్ణయం, ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవనుంది.

# ఎస్ఎల్బీసీ టన్నెల్లో ఇరుకున్న 8 మంది 100 శాతం బతికే అవకాశం లేదు

## : మంత్రి జూపల్లి



**హైదరాబాద్ :**తెలంగాణలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఇరుక్కున్న 8 మంది కార్మికులు, అధికారులను కాపాడే అవకాశాలు అసాధ్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో నిమగ్నమైన అధికారులు, సహా యక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వారి ప్రాణా లను కాపాడడం సాధ్యం కాని పరిస్థితి ఏర్ప డిందని ఆయన తెలిపారు.(సుచియార్ లిఫ్ట్ బ్యారేజీ కెనాల్) టన్నెల్లో నిర్మాణ పనుల సమయంలో ఘోర ప్రమాదం జరిగింది. గుండ్లకొండ దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు. తొలుత వీరిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు వేగంగా ప్రారంభించారు. అయితే, టన్నెల్లో నీరు చేరడంతో పరిస్థితి మరింత క్లిష్టమైందని అధికారులు వెల్లడించారు.– పరిస్థితి పూర్తిగా చేజారిపోయినట్లు సమాచారంమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ "ప్రస్తుత పరిస్థితులను చూస్తే లోపల ఉన్న కార్మికులు బ్రతికి బయటపడే అవకాశం లేదు. అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆక్సిజన్ కొరత, నీటి ప్రవాహం, ప్రమాద స్థితిలో ఉన్న టన్నెల్ గోడలు రెస్క్యూ ఆపరేషన్‌ను మరింత కష్టతరం చేశాయి" అని అన్నారు.– మృతదేహాల కోసం సెర్చ్ ఆపరేషన్ప్రస్తుతం రెస్క్యూ బృందాలు మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అవసరమైన యంత్రాలను ఉపయోగించి శిథిలాలను తొలగించడానికి చర్యలు కొనసాగుతున్నాయి.–మృతుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయంఈ ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వెల్లడించారు. ఈ ఘటన పట్ల రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి బాధ్యులను శిక్షించేందుకు ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలను కఠినంగా అమలు చేయాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది.

# కేరళలో మాస్ మర్డర్స్...

## ఐదుగురు ఫ్యామిలీ మెంబర్స్ ని చంపేశాడు!

**కేరళ :**కేరళలోని తిరువనంతపురం శివారులోని పోలీస్ స్టేషన్ లోకి అఫాన్ అనే 23 ఏళ్ల వ్యక్తి వెళ్లి.. అక్కడున్న పోలీసు అధికారికి ఓ విషయం చెప్పాడు. అదేమిటంటే... తాను తన తల్లి, అమ్మమ్మ, స్నేహితురాలు, సోదరుడు సహా ఆరుగురు వ్యక్తులను హత్య చేసినట్లు పేర్కొన్నాడు. దీంతో.. పోలీసులు తొలుత కాస్త సందేహంగా చూడగా.. ఎవరెవరిని ఎక్కడెక్కడ ఎలా చంపిందీ వివరించడంతో షాకయ్యారని అంటున్నారు.అవును.. కేరళలో అత్యంత ఘోరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇందులో భాగంగా... అఫాన్ అనే వ్యక్తి ఇంట్లో తల్లి, అమ్మమ్మ, స్నేహితురాలు, తమ్ముడు, మామ, అత్త ఇలా ఆరుగురిపై అత్యంత పాశవికంగా దాడి చేశాడు. ఈ దాడిలో ఐదుగురు మృతి చెందగా.. అతడి తల్లి మాత్రం ప్రస్తుతం ఆస్పత్రిలో పోరాడుతోందని చెబుతున్నారు. ఈ విషయం ఇప్పుడు సంచలనంగా మారింది.

నివేదికల ప్రకారం... దుబాయ్ లో బిజినెస్ చేస్తున్న తన తండ్రి రూ.75 లక్షల అప్పులు చేశాడని.. దీనివల్ల తాము ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని అఫాన్ చెబుతున్నాడంట. ఈ సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ తనకు సహాయం చేయడానికి అంగీకరించలేదని.. దీంతో అందరిపైనా ఆగ్రహంతో దాడి చేశాడని చెబుతున్నారు. ఈ క్రమంలో తన స్నేహితురాలిని చంపడం గమనార్హం.



ఈ సమయంలో తీవ్ర ఆగ్రహంలో ఉన్న అఫాన్.. మొదట తన ఇంట్లో ఉన్న తల్లి, అతని స్నేహితురాలిపై పదునైన వస్తువుతో దాడి చేశాడని తెలుస్తోంది. అనంతరం.. తన తమ్ముడు (13)ని సుత్తితో కొట్టి చంపాడని చెబుతున్నారు. అనంతరం తన ఇంటి నుంచి బయలుదేరిన అఫాన్.. తన మామ ఇంటికి వెళ్లాడు. ఈ సందర్భంగా అక్కడ తన మామ, అత్తలతో కాసేపు వాదన చేశాడు!

అనంతరం ఇద్దరినీ చంపాడని చెబుతున్నారు. ఆ తర్వాత తన మామ ఇంటి నుంచి బయలుదేరి.. తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి.. అక్కడ ఆమెను కూడా చంపాడు. అయితే... ఈ ఆరుగురిలో క్యాన్సర్ వ్యాదితో బాదపడుతున్న అఫాన్ తల్లి మాత్రం ప్రస్తుతం ప్రాణాలతో పోరాడుతుండగా.. మిగిలిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు చెబుతున్నారు.ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు... తన తండ్రి అప్పు విషయంలో ఇంట్లో గొడవ జరిగిందని.. దీంతో, ఎవరూ బతకకూడదని నిర్ణయించుకున్నట్లు అఫాన్ తెలిపాడని అన్నారు. ఈ సమయంలో సహాయం కోసం తన తల్లి, అమ్మమ్మ,

బంధువులను సంప్రదించగా.. సాయం చేయడానికి ఎవరూ ముందుకు రాలేదని చెప్పాడని తెలిపారు.అయితే... అఫాన్ ఇంటి పొరుగువారు స్పందిస్తూ... మంచి స్వభావం గల వ్యక్తి, మృదువుగా మాట్లాడే వ్యక్తిగా అతడిని అభివర్ణించారు. ఈ సందర్భంగా అతని తమ్ముడిని చంపడాన్ని చూసి షాకైనట్లు చెప్పారని అంటున్నారు. అతను అలా చేశాడంటే నమ్మలేకపోతున్నాం అనేది ఇరుగుపొరుగువారి మాటగా చెబుతున్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు వెల్లడించారు!

# ప్రశాంత్ కిశోర్ కి ఎమ్మెల్యేగా గెలిచే సత్తా ఉందా. ?



**బీహార్ :**శకునాలు చెప్పే బల్లి కుడితెలో పడిందని ఒక ముతక సామెత. ఎన్నికల వ్యూహకర్త రాజకీయ పార్టీ అధినేతగా కొత్త అవతారం ఎత్తిన ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే పరిస్థితి కూడా అలాగే ఉందా అన్న దాని మీద పొలిటికల్ గా సెటైర్లు పడుతున్నాయి.పీకే జన సూరజ్ అని ఒక పార్టీ పెట్టారు. ఆ పార్టీ బీహార్ లో ఏమీ పెద్దగా రాజకీయ ప్రదర్శన చేసింది లేదు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో సంచలనాలు సృష్టిస్తామని చెబుతోంది. అంతే కాదు బీహార్ సీఎం నితీష్ కుమార్ ని మాజీ సీఎం అవుతారని పీకే జోస్యం చెబుతున్నారు.నిజానికి చూస్తే బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ చాలా కాలంగా పాలిస్తున్నారు. ఆయన 2005 నుంచి మధ్యలో కొద్ది నెలలు తప్పించి మొత్తంగా బీహార్ కి సీఎంగా పాలిస్తున్నారు. ఇంతలా సుదీర్ఘంగా బీహార్ ని పాలించిన నేత మరొకరు లేరు.

ఏడున్నర పదుల వయసుకు చేరువ అవుతున్న నితీష్ ఈసారి కూడా గెలిస్తే మళ్ళీ సీఎం అవుతారని ఆయన పార్టీ జేడీయూ నేతలు చెబుతూంటారు. అయితే నితీష్ 1977 ఎమర్జెన్సీ నుంచి విద్యార్థి రాజకీయాల్లో మొదలెట్టి ఈ ఈ రోజు దాకా కొనసాగుతున్నారు.దాంతో ఆయన రాజకీయంగా విశ్రాంతి తీసుకుని కుమారుడిని వారసుడిగా ముందుకు తెస్తారు అన్న టాక్ ఒక వైపు ఉంది. మరో వైపు ఆయన కేంద్రంలోకి వెళ్తారని కూడా ఉంది. అవేవీ లేదు ఆయనే మళ్ళీ సీఎం అని జేడీయూ నేతలు బల్ల గుద్దుతున్నారు. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ వయోభారంతో ఉన్నారని ఆయన సీఎం సీటు ఎక్కేందుకు ఫిట్ గా లేరని ఒక బాంబు పేల్చారు జన సూరజ్ పార్టీ అధినేత ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే.ఆయన తాజాగా నితీష్ కుమార్ గురించి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. నితీష్ కుమార్ శారీరకంగానే కాదు మానసికంగా పూర్తిగా అలసిపోయారు అని అని అంటున్నారు. పైగా ఆయన రిటైర్ అయిపోయారు అని కూడా పీకే స్టేట్మెంట్ ఇచ్చేశారు.నితీష్ రాజకీయ పలుకుబడి మీద బలం మీద కూడా పీకే సెటైర్లు వేశారు. నితీష్ పార్టీకి ఎపుడూ బీహార్ గద్దెని ఏలేందుకు పూర్తి మెజారిటీ రాలేఅని అయిత్తే ఆయన పొత్తులతోనే సీఎం గా అలా కంటిన్యూ అయ్యారని నిందించారు.ఇలా రెండు దశాబ్దాలుగా బీహార్ ని ఎదురులేకుండా పాలించిన నితీష్ కుమార్ రాజకీయ జీవితం ఈ ఏడాది అక్టోబర్ లో జరిగే ఎన్నికలతో ముగియబోతోంది అని పీకే జోస్యం చెప్పేశారు. ఆయన మాజీ సీఎం కాబోతున్నారు అని కూడా సంచలన ప్రకటన చేశారు.

బీహార్ ఎన్నికల్లో జేడీయో ఓటమి ఖాయమని పీకే బల్ల గుద్దుతున్నారు. అంతే కాదు పీకే సొంత పార్టీ జనసూరజ్ వచ్చే ఎన్నికల్లో సంచలనం సృష్టిస్తుందని కూడా ఆయన చెప్పుకుంటున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ లో జనసూరజ్ పార్టీ భారీ ఎత్తున ర్యాలీ చేపడుతుందని ఆయన చెప్పారు.ఒకనాడు నితీష్ కి ప్రియ మిత్రుడిగా ఎన్నికల సలహాలు ఇచ్చిన వ్యూహకర్తగా ఆంతరంగికుడిగా మెలిగిన పీకే ఇపుడు నితీష్ కుమార్ ని మాజీ సీఎం కాబోతున్నారని చెబుతున్నారు. అంతే కాదు నితీష్ కుమార్ ఇప్పటికే రిటైర్ అయిపోయారని అంటున్నారు. మరి ఇది నిజమా గ్రౌండ్ లెవెల్ రియాలిటీ అలాగే ఉందా లేక పీకే సొంతంగా చేసిన సర్వేలో తేలిందా లేక పీకే ప్రత్యర్ధి పార్టీ కాబట్టి ఇలా నిప్పులు చెరుగుతున్నారా అంటే ఆలోచించాల్సిందే అని అంటున్నారు.ఇవన్నీ అలా ఉంచితే పీకేకి ఎమ్మెల్యేగా తానుగా గెలిచి అసెంబ్లీకి వెళ్ళే సత్తా ఉందా అన్న చర్చ సాగుతోంది. పీకే రాజకీయ సర్వేలు జోస్యాలు ఆయనకు ఏ మాత్రం సరిపడవని ఆయనను అందలం ఎక్కించలేవని అంటున్నారు. అంతే కాదు పీకే పొలిటికల్ లీడర్ మెటీరియల్ కాదని కూడా ప్రత్యర్ధులు అంటూంటారు. ఆయన గెలిచే పార్టీల తరఫున వకాల్తా పుచ్చుకుని వారిని గెలిపించిన క్రెడిట్ ని తన ఖాతాలో వేసుకుంటూంటారు అన్న విమర్శలు ఉన్నాయి.పీకే బిగ్ పొలిటికల్ లీడర్ ఇమేజ్ ని తానుగా క్రియేట్ చేసుకున్నారు తప్ప నిజానికి ఆయనకు అంత సీన్ ఉందా అన్నది పెద్ద ప్రశ్న. బీహార్ లో ఆయన పార్టీ ఈసారి ఎన్ని చోట్ల డిపాజిట్లు సాధిస్తుంది అన్నది కూడా మరో ప్రశ్న. ఇంతకీ పీకే ఒకే ఒక్కడుగా అయినా నెగ్గి అసెంబ్లీకి వస్తే ఆయన పార్టీ అక్కడికి సంచలనాలు సృష్టించినట్లే అని అంటున్నారు. నితీష్ కుమార్ వంటి వరిష్ట నేత మీద విమర్శలు చేసే ముందు పీకే తన రాజకీయ స్థాయి చూసుకోవాలి కదా అని జేడీయూ నేతలతో పాటు అంతా అంటున్నారు అంటే పీకే పొలిటికల్ గా చాలా నేర్చాల్సి ఉంది మరి.

# గోరంట్ల మాధవ్ కు నో గ్యాప్.. తాజాగా మరో బిగ్ షాక్!



**విజయవాడ :**మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అత్యాచార బాధితుల పేర్లు బహిర్గతం చేసిన కేసులో.. గురు వారం సాయంత్రం అనంతపురంలోని మాధవ్ ఇంటికి చేరు కున్న పోలీసులు నోటీసులు జారీ చేశారు. అనంతరం మాధవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో.. ఆ వ్యాఖ్యలపై తాజాగా మరోకేసు నమోదైంది.అవును... వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మార్చి 5వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ సూర్యాం ాావుపేటలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్పందించిన మాధవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు చేసుకుంటూపోతే రాష్ట్రంలో కచ్చితంగా అంతర్యుద్ధం రావడానికి ఎంతో దూరం లేదని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో.. రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోందని అన్నారు.ఈ సందర్భంగా... నేరస్థులను అరెస్ట్ చేయకుండా.. నేరం జరిగిన విధానాన్ని ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. ఏది ఏమైనా... పోలీసులకు తను కచ్చితంగా సహకరిస్తానని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే తాజాగా అనంతపురంలో మరోకేసు నమోదైంది.ఇలా తనకు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చిన అనంతరం స్పందిస్తూ... వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని.. ఇలానే చేసుకుంటూపోతే రాష్ట్రంలో అంతర్యుద్ధం మొదలవుతుందని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో... అతనిపై చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు అనంతపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా... గత ఏడాది అక్టోబర్ 21న గోరంట్ల మాధవ్ అనంతపురంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ.. కొన్ని ప్రాంతాల్లో అత్యాచారం, హత్యకు గురైన బాధితుల పేర్లు బహిర్గతం చేశారు! ఈ నేపథ్యంలోనే రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అదే ఏడాది నవంబర్ లో విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు మాధవ్ పై ఫిర్యాదు చేశారు.

దీంతో... సెక్షన్ 23(4), ఆఫ్ పోక్సో, బీ.ఎన్.ఎస్.ఎస్. 72, 79 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. ప్రస్తుతం ఇదే కేసులో సైబర్ క్రైమ్ పోలీసులు విచారించనున్నారు. మరి తాజాగా అనంతపురంలో అందిన ఫిర్యాదును ఏ మేరకు సీరియస్ గా తీసుకుంటారనేది వేచి చూడాలి!

# బద్రీనాథ్ లో పెను ప్రమాదం... మంచుచరియల కింద 47 మంది!

**ఉత్తరాఖండ్ :**ఉత్తరాఖండ్ లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... గత కొన్ని రోజులుగా ఇక్కడ భారీగా మంచు కురుస్తుండటంతో శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. బద్రీనాథ్ ధామ్ లోని నేషనల్ హైవేపై ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ సమయంలో 47 మంది ఆచూకీ ఆందోళనకరంగా మారింది!అవును... ఉత్తరాఖండ్ లోని బద్రీనాథ్, దాని పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చమేలీ బద్రీనాథ్ రహదారిపై మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ సమయంలో ఆ మంచు చరియల కింద సుమారు 57 మంది రోడ్డు నిర్మాణ కార్మికులు చిక్కుకున్నారని.. అయితే, అందులో 10 మందిని రక్షించారని తెలుస్తోంది.మానా గ్రామం సమీపంలో జరిగిన ఈ ఘటనలో మిగిలిన 47 మంది కార్మికుల ఆచూకీ తెలియలేదని అంటున్నారు. వీరంతా మంచు కింద చిక్కుకున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో... బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీ.ఆర్.వో) బృందలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి!ఇదే సమయంలో ఎస్.డీ.ఆర్.ఎఫ్, ఎన్.డీ.ఆర్.ఎఫ్. లతో పాటు ఇండో టిబెటన్ బోర్డర్ ఫోర్స్ (ఐటీబీపీ) సహాయక చర్యల్లో పాల్గొన్నారని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన బీ.ఆర్.వో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్.. మూడు నుంచి నాలుగు అంబులెన్స్ లను సంఘటనా స్థలానికి పంపినట్లు తెలిపారు. భారీ మంచు కారణంగా సహాయక చర్యలు ఆలస్యం అయ్యాయని అన్నారు.మరోపక్క... ఉత్తరాఖండ్ తో సహా అనేక కొండ ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ (ఐ.ఎం.డీ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇందులో భాగంగా... శుక్రవారం అర్ధరాత్రి వరకూ సుమారు 20 సెం.మీ.



వరకూ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఆ 47 మంది ఆచూకీపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు.

# కూటమి ప్రభుత్వంలో రెండు రెడ్‌బుక్‌లు.. ఒకటి లోకేష్.. రెండోది...?



**విశాఖ:**రెడ్ బుక్ అనే పేరు ఏపీలో పొలిటికల్‌గా మంచి హీట్ పెంచుతోంది. వైసీపీ నేతలు అయితే రెడ్ బుక్ రాజ్యాంగం ఏపీలో అమలు చేస్తున్నారని.. రెడ్ బుక్ పాలనే ఏపీలో నడుస్తోందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే తీవ్ర ఆరోపణలు చేస్తోన్న సంగతి తెలిసిందే. రెడ్ బుక్‌ను అడ్డం పెట్టుకుని వైసీపీ నేతలను.. ఆ పార్టీ సానుభూతి పరులను రకరకాలుగా వేధిస్తున్నారని వైసీపీ వాళ్లు ఆరోపణలు చేస్తున్నారు.తాజాగా మాజీ వైసీపీ నేత.. సినీనటుడు పోసాని కృష్ణ మురళి అరెస్టు అయ్యారు. దీంతో మరోసారి రెడ్‌బుక్ రాజ్యాంగం మీద వైసిపి తీవ్ర ఆరోపణలు చేస్తుంది. వైసీపీ నేతలు అందరూ రెడ్‌బుక్ రాజ్యాంగంతోనే ఆంధ్రప్రదేశ్లో పాలన నడుస్తుంది అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఈ క్రమంలోనే విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే.. వైసీపీ నేత వాసుపల్లి గణేష్ కుమార్ రెడ్‌బుక్ మీద తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన గతంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నేత. తాజాగా ఆయన మాట్లాడుతూ మండిపడ్డారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆటో డ్రైవర్ కొండ నాగన్నకు అంబటి మహేందర్ రెడ్డి,చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

**వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేత**
**పేదలకు అపన్నహస్తం అందించే నాయకుడు చిలువేరు సమ్మన్న.కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్**





**:-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన కొండ నాగన్న ఇటీవల రెండు కిడ్నీలు దెబ్బతిని కంటి చూపు మందగించడం తో ఆరు నెలల నుండి పూర్తిగా నారోగ్యానికి గురై రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయించుకుంటున్న విషయం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,ఓబీసీ సెల్ అధ్యక్షులు శీలం మునీష్ గౌడ్ వారికి తెలియజేయగా వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి నాగన్నను పరామర్శించారు లిడిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు చెలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని శరవాణిలో వైద్యులతో మాట్లాడి వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని విధాల మా సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించి ఒకవేళ అవసరమైతే స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతోఎల్ ఓ సి ఇప్పిస్తామని, అతని కంటి లేజర్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, కొండ చిన్న వెంకన్న, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్,నర్రా అశోక్ వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య, ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు,మాలి మురళి,కొండ శీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి, వేల్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సైన్స్ పై అవగాహన



**మద్దూరు, (ఫిబ్రవరి 28) :** పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదిరి పహాడ్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాజెక్టు ఇన్నోవేషన్ లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు, పోస్టర్ ప్రజెంటేషన్, వైజ్ఞానిక పరికరాల ప్రదర్శన, ఆర్గానిక్ ఫార్మింగ్ పైన, అవగాహన, చంద్రయాన్ రాకెట్ ప్రయోగం, నీటి విద్యుత్ విశ్లేషణ, ఆమ్లాలు చారాలు పీహెచ్ పైన అవగాహన తదితర అంశాల పైన విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. శాస్త్రజ్ఞుల యొక్క ఆవిష్కరణలు, వారి యొక్క సేవలు గురించి వివరించడం జరిగింది. విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు రక్త పరీక్షలు నిర్వహించి బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి యొక్క బ్లడ్ గ్రూప్ తెలియ చేయడం జరిగింది. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్య క్రమంలో మండల విద్యాధికారి ఎం. బాలకిష్టప్ప, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీని వాస్ , భాస్కర్, రాజారత్నం, రవీందర్, రవీందర్ నాయక్, మల్లికా, యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**:-తొర్రూరు :**తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం,ఐక్యుఏసి, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సంయుక్తంగా శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత సివి రామన్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని సైన్స్ ద్వారానే సమాజ పురోగతి సాధ్యమని తెలిపారు.దైనందిన జీవితంలో సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కోఆర్డినేటర్, భౌతిక శాస్త్ర విభాగం అధిపతి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ కాంతి ధర్మాలు,రామన్ ఫలితాన్ని కూలం కుశంగా వివరించారు. ప్రపంచ వైజ్ఞానిక సమాజానికి భారతీయ శాస్త్రవేత్తల సహకారలని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వీరన్న నాయక్, అధ్యాపక బృందం శాంతి కుమార్, పార్వతి, టి. వెంకన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్యలూనావత్, శారద, అంజుమ్ ఆరా, శ్రీనివాస్, సునీల్, కృష్ణవేణి, రాధిక, రజిత, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## “తలుపు తట్టండి కార్యక్రమం లో పాల్గొన్న డీ ఈఓ గోవిందరాజు

**నారాయణపేట జిల్లా :**కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గం నుంపై 8 గం లోపు మరికల్ మండలం మాదా ్వర్ గ్రామంలోని పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల సన్నహకం నిమిత్తం వారి ఇండ్లను సంద ర్శించి వారి తల్లిదండ్రులతో ముచ్చటి ంచారు. విజయలక్ష్మి గారు మాట్లాడుతూ, తల్లిదండ్రులు విద్యార్థులకు ఇంట్లో పనులేవి చెప్పకుండా రాబోయే 20 రోజుల్లో చదవడం రాయడం పైనే దృష్టి పెట్టాలని అన్నారు.పిల్లల ఆరోగ్యం చాలా ముఖ్యమని, ఒత్తిడి లేకుండా వారితో ప్రేమగా మెలగాలి అంటూనే, విద్యార్థులకు ఇబ్బంది కలిగించే ఏ అవకాశం ఇవ్వరాదన్నారు.తల్లిదండ్రులు తమ ఇళ్లకు ఇలా ఉపాధ్యాయులు రావడం తమ బాధ్యతను గుర్తుచేసిందని అన్నారు.విద్యార్థులు చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నారని, వారి చురుకుదనం ఇలా ఉపాధ్యాయులని వాటి ఇండ్లకు వచ్చేలా చేసిందన్నారు.విద్యార్థుల ప్రతీ అవసరం లో ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని విద్యార్థులూ నిస్సంకోచముగా తమ సందేహాలు నివృత్తి చేసుకోని పబ్లిక్ పరీక్షలు మరింత కాన్ఫిడెంట్ గా రాయలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈరోజు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లకు వెళ్ళడం జరిగిందని, ఇలా విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం పోగొట్టడం మరియు తల్లిదండ్రుల బాధ్యత గుర్తు చేయడం వల్ల మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.కార్యక్రమంలో డీ ఈఓ గోవిందరాజు, ఏ ఏం ఓ విద్యాసాగర్ ఎమ్ ఈఓ మనోరంజని జీహెచెం నాగరత్న మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**:-తొర్రూరు :**తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పలు సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.
ఈ సందర్భంగా హెచ్ఎం శారదా దేవి మాట్లాడుతూ.విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని, సైన్సు ద్వారానే సమాజ పురోగతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ హైమావతి, విమలాదేవి, రాయల్, రేణుక, దర్గా హుస్సేన్, రిజ్వానా, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావో పథకం పై విద్యార్థులకు అవగాహన



**మద్దూరు, (ఫిబ్రవరి 28) :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్య ంలో బాలికా సాధికారతకై బేటీ బచావో బేటీ పడావో పథకంపై అవగాహన కల్పిం చేందుకు నారాయణపేట జిల్లాలో విస్తృ తంగా ప్రచారం జరుగుతుందని సీడీపీఓ వెంకటమ్మఅన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కస్తూరిబా పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన, లింగ సమానత్వం, బాలిక విద్యపై అవగాహన కల్పించేందుకు, బాలికా సాధికారత కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు. అమ్మాయిల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశ పెట్టాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ వెంకటమ్మ,, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సి ంహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నర్సిములు, జనరంజిని కల్చరల్ అసోసియేషన్ కళాకారులు యాదగిరి, ఎల్లన్న,సాయి,కడపరాయుడు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లాలో నమోదైన ఓటింగ్ తుది వివరాలు



**తేదీ, ఫిబ్రవరి 27, నిర్మల్ :**జిల్లాలో శాసనమండలి ఓటింగ్ పూర్తయింది. సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికల సమయం ముగియగా. ఆ సమయానికి వర ుసలో నిలబడి ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. అధికారులు వెల్ల డించిన వివరాల ప్రకారం జిల్లాలో 1282 మంది పురుష, 684 స్త్రీ ఉపాధ్యాయ ఓటర్లను కలుపుకొని మొత్తం 1966 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉండగా వీరిలో 1146 మంది పురుష, 609 మంది స్త్రీ ఉపాధ్యాయ ఓటర్లు కలుపుకొని, 1755 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 89.27 గా నమోదయింది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 11497 పురుష, 5644 స్త్రీ ఓటర్లను కలుపుకొని మొత్తం 17141 పట్ట భద్రుల ఓటర్లు ఉన్నారు. వీరిలో 8434 మంది పురుష,
4008 మంది స్త్రీ ఓటర్లను కలుపుకొని మొత్తం 12442 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పట్టభద్రుల ఎన్ని కలకు సంబంధించి 72.59 శాతం ఓటింగ్ నమోదయిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**శంషాబాద్ ఫిబ్రవరి** నేటి సమాజంలో అన్ని ప్రయోగాలతో ప్రపంచాన్ని నడిపించేది సైన్స్ అని ట్రినిటీ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాలతి గౌడ్,కరస్పాండెంట్ చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ ట్రినిటీ మోడల్ హైస్కూల్లో జాతీయ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో సైన్స్ సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు క్విజ్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి విద్యార్థి దశనుండే సైన్స్ పై అవగాహన పెంచుకొని శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని సూచించారు.సైన్స్ అంటే సమాధానం, సైన్స్ అంటే రుజువు అనే విషయాలను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎగ్జిబిట్లు చేయడంతో ఈ కార్యక్రమం పలువురిని ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి గౌడ్, కరస్పాండెంట్ చంద్రశేఖర్ గౌడ్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వైద్యం అందించడమే నోద హాస్పటల్ లక్ష్యం

**కొంతమంది తెలిసి తెలియక రాసే కథనాల వల్ల నిజమైన జర్నలిస్టులకు చెడ్డ పేరు**
**వైద్యులను రాక్షసులని రాయడం సమంజసమేనా**
**నిజా నిజాలు తెలుసుకొని కథనాలు రాయాలని జర్నలిస్టులకు హితవు**
**నోద హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ సురేందర్ నాయక్**



**తొర్రూరు :**నిరుపేదలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో తొర్రూరు లో హాస్పిటల్ పెట్టి వైద్య సేవలు అంది స్తున్న వైద్యులను రాక్షసులని సంబోధిస్తూ తెలిసి తెలియక కథనాలు రాయడం ఎంతవరకు సమంజసం అని నోద హాస్పి టల్ నిర్వాహకుడు డాక్టర్ సురేందర్ నాయక్ విమర్శించారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని నోద హాస్పటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ పేషంటు ప్రాణాలు కాపాడాలని లక్ష్యంతోనే వైద్యులు విధులు నిర్వహిస్తారని... ఆపరేషన్ మరియు ట్రీట్మెంట్ ఫెయిల్ కావాలని ఎవరు వైద్యం అందించాలని విజ్ఞత కలిగిన జర్నలిస్టులు గుర్తించి నిజా నిజాలు తెలుసుకొని కథనాలు రాయాలని అన్నారు. అనతి కాలంలోనే మంచి ప్రఖ్యాతులు వస్తున్నాయని మా హాస్పిటల్ పై బురదజల్లే ప్రక్రియలో భాగంగానే తెలిసి తెలియక కథనాలు రాశారని అసలు ఏం జరిగిందో కనీసం నన్ను వివరణ అడగకుండా కథనాలు రాయడం ఎంతవరకు సమంజసం రాసిన జర్నలిస్టుల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే ఈ విషయంపై ఎంతవరకు వెళ్లడానికైనా వెనకాడనని అన్నారు. కథనాలు రాసిన కొంతమంది జర్నలిస్టులు అసలు విషయం తెలుసుకొని మళ్లీ కథనం రాయాలని లేనియెడల జరగబోయే పరిణామాలకు మీరే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. విజ్ఞులైన జర్నలిస్టులు నిజా నిజాలు తెలుసుకొని కథనాలు రాయాలి.తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన శా శాంతమ్మ కొద్ది రోజుల క్రితం కడుపు నొప్పితో తొర్రూర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చేరింది.అక్కడే డాక్టర్ స్పందిస్తూ ఆమెకి చికిత్స అందించే ఉద్దేశంతో ఆమెను స్కానింగ్ కి పంపించగా రిపోర్టులో ఎలాంటి లక్షణాలు లేకపోవడంతో ఆపరేషన్ చేస్తుండగా కంతిని గుర్తించి డాక్టర్ కంతిని తొలగి ంచకుండా కేవలం అపెండెక్స్ పేగును మాత్రమే తొలగించడం జరిగింది.ఒకవేళ కంతిని తొలగించినచో పేషెంట్ కు ప్రాణాపాయం ఉంటుందనే ఉద్దేశంతో కంతిని తొలగించకుండా కుట్లు వేసి ఆపరేషన్ పూర్తి చేయడం జరిగింది. తదుపరి వైద్య పరీక్షల నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని తెలిపారు. సందర్భంగా డాక్టర్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందజేసే ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే కొంతమంది జర్నలిస్టులు,యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు హాస్పిటల్ నిర్వాహకులపై దౌర్జన్యానికి దిగి మమ్మల్ని మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని,అదేవిధంగా డాక్టర్లను రాక్షస డాక్టర్స్ కించపరుస్తూ అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ నిజాలు రాయకుండా కల్పితాలు రాసి హాస్పిటల్ యొక్క పేరును,మా పేరును డ్యామేజ్ చేసే విధంగా వార్తలు రాయడం సమంజసం కాదని పేర్కొంటూ ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని వార్తలు రాయాలని సూచించారు. లేనియెడల ఈ వార్త కథనంపై ఎంత దూరం వెళ్లడానికైనా వెనకాడమని అన్నారు. డాక్టరు వల్ల మాకు ఎలాంటి అన్యాయం జరగలేదు. శాంతమ్మ.. నోధ హాస్పటల్ డాక్టర్ వల్ల మాకు ఎలాంటి అన్యాయం జరగలేదని, నొప్పి వస్తే హాస్పిటల్ కి వెళ్ళగా అపెండెక్స్ ఆపరేషన్ చేసి.. లోపల కంతి ఉందని మాకు తెలియజేసి మీరు వేరే హాస్పిటల్ కి వెళ్లాలని సూచించారని పేషంటు శాంతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలిపిన వివరాల ప్రకారం హాస్పిటల్ వల్ల మాకు ఎలాంటి అన్యాయం జరగలేదని కొంతమంది విలేకరులు వచ్చి మమ్ములను అడగగా ఇదే విషయం వారితో చెప్పామని.. మాకు లేని బాధ మీకు ఎందుకని మమ్ములను ఇలా మాట్లాడు అలా మాటలాడావు అని మా దగ్గరకు వచ్చిన విలేకరులనే ప్రశ్నించామని వివరణ ఇచ్చారు.

# నిమ్మకు నీరెత్తిన విద్యా శాఖాధికారులు

**రంగారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా కొత్త బ్రాంచ్ ప్రైవేటు పాఠశాలలకు అనుమతి**
**మండల విద్యాశాఖ అధికారి జిల్లా విద్యా శాఖాధికారులతో కుమ్మక్కై అనుమతులు**
**ఫైర్ సేఫ్టీ ట్రాఫిక్ పోలీసులు అనుమతి లేకుండా కొత్త బ్రాంచ్ విద్యాసంస్థలకు పర్మిషన్లు**

**షాద్ నగర్ ఫిబ్రవరి 28 :** తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. విద్యాశాఖ కు మంత్రి లేకపోవడంతో విద్యాశాఖ అధికారులు పలుకుబడి కలిగిన బడా నాయకులతో కుమ్మక్కై విచ్చల విడిగా అనుమతులు ఇస్తున్నారు..ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, హైదర్గూడా లో అత్తాపూర్ ఓ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇవ్వడంతో... అదే పాఠశాల యాజమాన్యం కూత వేటు దూరం లో యదేచ్ఛగా ఉప్పరపల్లిలో మరో బ్రాంచ్ ప్రారంభించి, మరో అడుగు దూరంలో ఇదే పాఠశాల యాజమాన్యం శివరాం పల్లిలో నాలుగు అంతస్తుల బిల్డింగ్ కింద సెల్లార్ ఉన్నా ,ట్రాఫిక్ పోలీసుల నుంచి అనుమతి లేకుండా, ఫైర్ సేఫ్టీ ,బిల్డింగ్ కు సెట్ బ్యాక్ లేకుండా, ముఖ్యంగా పార్కింగ్ స్థలం లేని బిల్డింగును ప్రైవేటు పాఠశాలకు అనుమతి ఇవ్వడం శోచనీయం.. ఇదే పాఠశాల అత్తాపూర్ బ్రాంచ్ బిల్డింగ్ కింది భాగంలో మొత్తం బేకరీ ఉండడం గమనార్హం. ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే విద్యార్థుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అని తల్లితండ్రులు , స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శివరాంపల్లిలో కొత్తగా ప్రారంభం కానున్న ఓ బడా కార్పొరేట్ బ్రాంచ్ పాఠశాలకు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి మరియు రంగారెడ్డి జిల్లా విద్యాధికారి తో కుమ్మక్కై పర్మిషన్లు ఇవ్వుటకు ప్రయత్నాలు జరుగుతు న్నట్లు విశ్వసనీయ సమాచారం... రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే స్పందించి కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలకు పూర్తి నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని ఉన్నత విద్యా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఈ విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో మండల స్థాయి విద్యాధి కారులు, జిల్లా స్థాయి విద్యా అధికారులు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో విద్యా శాఖ అస్తవ్యస్తంగా తయారయింది. రాష్ట్ర ంలో అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు రంగారెడ్డి జిల్లాలో ఉండటంతో విద్యా వ్యా పారం ఏ స్థాయిలో జరుగుతోందో అర్థం చేసు కోవచ్చు. ఇకనైనా విద్యా హక్కు చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి..



# ఆటో బోల్తా పడి విద్యార్థులకు గాయాలు గాయాలు అయినా విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**శ్రీ చైతన్య స్కూల్ మరియు సత్య సాయి స్కూల్స్ విద్యార్థులకు తీవ్ర గాయాలు**
**వరుస ఘటనలు జాగుతుంటే ఎమ్ ఈ ఓ ఎమ్ చేస్తున్నారు?**
**వెంటనే ఎమ్ ఈ ఓ స్కూల్స్ యాజమాన్యాలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలి**
**విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనటువంటి ఆర్టిఏ అధికారులు**
**ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**



**షాద్ నగర్ ఫిబ్రవరి28:** ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన.. కలిసి వారికి వివరించి చెప్పిన అదే పద్ధతిన వ్యవహరి స్తున్నారు.ఏ స్కూల్ యొక్క బస్సులను మరియు ఆటోలను ఎలాంటి తనిఖీలు చేయకుండా నిమ్మకు నీరెత్తిన విధంగా ఆర్టిఏ అధికారు లుచూస్తూఉండిపోతున్నారు.విద్యార్థులు ప్రాణాలను పుట్టగొడుగులుగా రాలి పోతున్న పాటించుకొని అధికారులు. మున్నటికి మొన్న ఒక స్కూల్లో బస్సు యాక్సిడెంట్ తర్వాత మరొక స్కూల్లో ఆటో బోల్తా మరియు ఇంకొక స్కూల్లో విద్యార్థుల ప్రాణాలు ఇలా విద్యార్థుల ప్రాణాలు పోతా ఉన్నా గాని అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటు... ఇప్పటికైనా అధికారులు స్పందించాలి ప్రతి ఒక్క స్కూల్లో ఉన్నటువంటి బస్సుల యొక్క ఫిట్నెస్ లు చెక్ చేయాలి లేనియెడల వాటిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనిఎస్ ఎఫ్ ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రంలో ఎస్ ఎఫ్ ఐ టౌన్ ప్రెసిడెంట్ సుమయిర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన బీసీ సేన నాయకుల ఒకే ఆటోలో 15 మంది ఎట్లా కూర్చుంటారు

**అసలు ఆర్టీఓ విద్యా అధికారులు ఏం చేస్తున్నట్టు**
**బీసీసేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్**



**షాద్ నగర్ ఫిబ్రవరి28:**షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సత్య సాయి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆటో ప్రమాదానికి గురై గాయపడ్డారు. నందిగామ మండలంలోని వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడా, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు ఆటోలో ప్రయాణిస్తుండగా, రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎదురుగా వచ్చిన బైక్ కారణంగా ఆటో బోల్తా పడింది.ఈ ఘటనలో డ్రైవర్ పిచ్చకుంట్ల పాండు తీవ్రంగా గాయపడగా, కొంతమంది విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి.గాయపడిన విద్యార్థులను తక్షణమే ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలిసిన వెంటనే బీసీ సేన నాయకులు ఆసుపత్రికి చేరుకుని గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, వారికి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా సూచించారు ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటనపై బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ఒకే ఆటోలో 15 మంది ఎట్లా కూర్చున్నారని వారు అన్నారు అసలు ఆర్టీఓ విద్యా అధికారులు ఏం చేస్తున్నారు అని వారు ప్రశ్నించారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో చర్చించనున్నాము.
విద్యార్థుల భద్రత మా ప్రాధాన్యత వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీసేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, అసెంబ్లీ బీసీసేన ప్రధాన కార్యదర్శి భూష%శీ% నరేష్, అసెంబ్లీ బీసీసేన ట్రెజరర్ చందులాల్, షాద్నగర్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్,టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి రవి, మల్కాపూర్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్బంగా 2కే రన్ ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**తేదీ, ఫిబ్రవరి 28, నిర్మల్:** పట్టణంలోనే శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు 2 కే రన్ నిర్వహించారు. ఈ 2కే రన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించే విధంగా అవగాహన కల్పించేలా నినాదాలు చేస్తూ ఈ 2కే రన్ ర్యాలీ ఎన్ టి ఆర్ స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు జిల్లాలో ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బ్యాంకుల ద్వారా మహిళలను అన్ని రంగాల్లో పరిపుష్టం చేయడమే అన్నారు. మహిళా సాధికారితకు బ్యాంకులు అనేక రకాలుగా చేయూతను అందిస్తున్నాయని తెలిపారు. ఆయా పథకాలకు, రుణాలకు అర్హులైన మహిళలందరూ వాటిని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై అధికారులు మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో రకాల పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారిత సాధించడానికి ఈ పథకాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకుల సహకారంతో మహిళలు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. వివిధ వర్గాల మహిళలు, ట్రాన్స్ జెండర్లు బ్యాంకు ఖాతాలు కలిగి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జెడ్పి సీఈవో గోవింద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, వెనుకబడిన తరగతుల అధికారి రాజేశ్వర్ గౌడ్, సిడిపిఓ నాగలక్ష్మి, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ అశోక్ కుమార్, ఎస్ హెచ్ జి ల మహిళలు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెనకాల నిలబడే వ్యవస్థ బంద్ కావాలి

**స్థానిక ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల సత్తా చాటాలి..**



**షాద్ నగర్ ఫిబ్రవరి28:** షాద్ నగర్ నియోజక వర్గంలో బీసీ సేన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో జనరల్ కోటాలో బీసీ ల సత్తా చాటాలి.అని వెనకాల నిలబడే వ్యవస్థ మారాలని వారు అన్నారు అదే విధంగా బీసీ వర్గాలు భారత దేశ అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తున్నాయి. వ్యవసాయం,వాణిజ్యం, సేవ రంగం, వ్యాపారం, ఉద్యోగాలు ఇలా అన్ని రంగాల్లో తమ అంకితభావంతో ఎదుగుతూ దేశానికి సహకారం అందిస్తున్నాయి. కానీ, రాజకీయంగా బీసీల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం తీవ్రమైన అసమతుల్యత. ఈ అసమతుల్యతను తొలగించేందుకు ఈ స్థానిక ఎన్నికలు మనకు గొప్ప అవకాశం!ఎందుకు బీసీల పాలన అవసరం సమాజానికి న్యాయం చేయగల నాయకత్వం రావాలి ప్రజా సమస్యలపై పని చేసే నాయకులు అధికారం పొందాలి బీసీల సంక్షేమం కోసం పోరాడే హక్కుగా మారాలి రాజకీయంగా బలమైన స్థానాన్ని నిర్మించుకోవాలని వారు అన్నారు ఈ ఎన్నికల్లో బీసీల భాగస్వామ్యం పెరగాలి. మన బలాన్ని గుర్తించి, బీసీ వర్గాల అభ్యర్థులను గెలిపించాలి. ఒకరి ఓటు మరొకరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది! కాబట్టి, మన సామూహిక శక్తిని అర్థం చేసుకుని, ఈ ఎన్నికల్లో బీసీల విజయాన్ని ఖాయం చేయాలి.బీసీలు ఎవరికి ఓటు వేయాలి?బీసీల అభివృద్ధిని ప్రోత్సహించే వారికి, బీసీ వర్గాలకు అన్యాయం చేయని వారికి, బీసీల హక్కులను కాపాడే వారికి మాత్రమే ఓటు వేసే సమయం ఇది. రాజకీయ పార్టీల వాగ్దానాలకు మోసపోకుండా, వాస్తవానికి దగ్గరగా ఉండే నాయకులను ఎంచుకోవాలి.ఈసారి మనం వెనుకబడి ఉండకూడదు! పార్టీలు మనల్ని ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. పాలనలో మనకు రావాల్సిన స్థానం, హక్కు, గౌరవం సాధించుకోవాలి. బీసీల నాయకత్వాన్ని బలంగా నిలబెట్టి, అధికారం మన చేతుల్లోకి తీసుకురావడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం."బీసీల పరిపాలన %-% సమాజ అభివృద్ధి" అనే నినాదంతో ముందుకు సాగుదాం. మనం ఒక్కటిగా ఉన్నప్పుడే బలమైన శక్తిగా మారగలం. స్థానిక స్థాయిలో బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించి, గెలిపించి, అధికారంలోకి తెచ్చే బాధ్యత మనదే! మన హక్కుల కోసం మనమే పోరాడాలి %-% మన భవిష్యత్తును మనమే నిర్మించాలి! ఈ ఎన్నికలు బీసీ వర్గాల భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి. కాబట్టి, ప్రతి ఓటు బీసీ అభివృద్ధికి దోహదపడేలా ఉండాలి. మన బలాన్ని, మన ఐక్యతను నిరూపిద్దాం! ఈ కార్య క్రమంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూష%శీ% నరేష్ అసెంబ్లీ కోశాధికారి చందూలాల్ జమాల్పూర్ అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్ షాద్నగర్ టౌన్ అధ్యక్షులు బీసీ సేన తంగేడుపల్లి శంకర్ ప్రధాన కార్యదర్శి షాద్నగర్ బిసి సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి ఉపాధ్యక్షులు వరప్రసాద్ భాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు సురేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు సాయిలు, ఫరూక్నగర్ మండల్ అధ్యక్షుడు మేకల వెంకటేష్ ఉపాధ్యక్షులు మార్గం భద్రప్ప 11వ వార్డు అధ్యక్షులు మడంపల్లి శివకుమార్ అధ్యక్షులు ఇష్కం హరికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు పనులను వెంటనే ప్రారంభించాలి

**ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉన్న భూమిలేని ప్రతి పేద కుటుంబానికి**
**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలి**
**తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్**
**జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్**



**:-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యాకర్తల సమావేశం కేసముద్రం లోని హరిహర గార్డెన్లో జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్డు ఉండి భూమిలేని నిరుపేద ప్రతి కుటుంబానికి పని దినంతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు 20 రోజుల పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని చెప్పడం నిజంగా పేద కుటుంబాలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా మోసగించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎటువంటి కండిషన్ లేకుండా భూమిలేని జాబ్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కే సముద్రం ప్రాంతంలో పసుపు పండించే రైతులు అధికంగా ఉన్నారు పసుపు బోర్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, నాయకులు గుగులోత్ కేస్య, జాటోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం

**తొర్రూరు :**పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం అందుబాటులోకి వచ్చిందని వెలికట్ట పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ ఫాతిమా ఫరా తెలిపారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట పల్లె దవాఖా నలో 12 రకాల వైద్య సేవలపై వైద్యు రాలు ఫాతిమా స్థానికులకు అవగాహన కల్పించారు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఔషధాలు, మందులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పల్లె దవాఖానాల్లో 12 రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రతి ఉప కేంద్రాన్ని పల్లె దవాఖానాగా మార్చడం వల్ల ప్ర భుత్వం వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. గర్భిణీలు, పిల్లలకు బుధ, శనివారాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, బిపి, షుగర్ ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. నవజాత శిశువులకు, కౌమార వయసు పిల్లలకు, వృద్ధు లకు ప్రత్యేక సేవలు అందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కు లు వడ్ల కొండ వెంకట సాయిలు, ఆశా కార్యకర్తలు జ్యోతి,మాధవి, మైబా, స్థానికులు పాల్గొన్నారు.

# బిజ్వార్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**ఉట్కూర్ మండలం :**ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భారత సైన్స్ శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి వారి జీవిత విశేషాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని రాణించాలని సూచించారు.విద్యార్థులకు వివిధ విజ్ఞాన శాస్త్ర కృత్యాలు సివి రామన్ కు సంబంధించిన చిత్రపట మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సివి రామన్ పేరును ఆంగ్ల అక్షరాలతో విద్యార్థులచే ఏర్పాటుచేసిన మానవహారం ఆకట్టుకుంది ఇట్టి కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ కిషోర్ కుమార్ ఉపాధ్యాయ బృందం గోపాల్ నాగరాజు గజలప్ప హర్షద్ మనోహర్ నరేష్ స్నేహ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులను బడికి మాన్పించవద్దు



**మద్దూరు, (ఫిబ్రవరి 28) :**రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేనివట్ల ఉపాధ్యాయులు పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న సి మరియు డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థుల ఇంటికి ఉదయం 6 గం.నుండి 8 గం.ల మధ్య సమయంలో వాళ్ళ తలుపు తట్టి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పదవ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున వార్షిక పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులకు ఎలాంటి పనులు చెప్పవద్దని అలాగే వారికి చదవడానికి అవకాశం కల్పించాలని ఇల్లు ఇల్లు తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు రాజు నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరయ్య,బాలరాజ్,బ్రహ్మయ్య, సాయి కుమార్ లు పాల్గొన్నారు.

**రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. ముస్లిం సోదరులు ఉపవాసం ఉండే సమయాల్లో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు**



**తేదీ, ఫిబ్రవరి 28,నిర్మల్:-**పట్టణంలోని శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ముస్లిం మత పెద్ద లతో ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లా డుతూ, మార్చి 2 నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్న నేపథ్య ంలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని,మసీదుల పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలి సూచించార. ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణ సము దాయాలను అదనపు సమయాల్లో తెరిచి ఉండే విధంగా అనుమతించడం జరుగు తుందన్నారు. ముస్లింల సహాయార్థం టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మసీదుల వద్ద ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా దుకాణాలను అదనపు సమయాల్లో తెరిచి ఉంచేందుకు అనుమతులు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించాలి కలెక్టర్ సిక్తా పట్నాయక్

**/నారాయణపేట జిల్లా :**ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన గావించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారంజిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సింగార్బేస్,భవిత కేంద్రంను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధన ఏవిధంగా జరగుతుందో తనిఖీ చేయడం జరిగింది.భవిత కేంద్రంలో జరిగే కార్యక్రమాలు (పీజీయోతిరపి, హెూమం బేసిక్ ఏద్యకేషన్ గురించి సంబంధిత ఐఈఅర్ పి, ఎంఈఓ లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఈ కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్, యాదయ్యా శెట్టి,శ్రీనివాస్ సెక్టోరియల్ ఆఫీసర్, ఎంఈఓ బాలాజీ, శ్రీనివాస్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు శాస్త్రవేత్తలై సమాజానికి సేవలందించండి

**విద్యార్థులకు కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాషీద్ పిలుపు**
**మోడ్రన్ ఇఖ్రా స్కూల్ సివి రామన్ జయంతి వేడుకలు**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**శాస్త్రీయంగా ఆలోచించండి.. శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయండి అంటూ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు తీరు ఆలోచించి ముందుకు పోవాలని పేర్కొన్నారు. సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు సార్ సి వి రామన్ ఏ బి జె అబ్దుల్ కలాం సుభాష్ చంద్రబోస్ మేరీ విలీయం చేసిన సేవలను కొనియాడారు. వారి భాటలో విద్యార్థిని విద్యార్థులు నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి. విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని గురించి తెలుపుతూ చేసిన నృత్యం గానం విద్యార్దులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మీ, జేఫీషా, అనితా తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మండల స్థాయి టాలెంట్ టెస్టులో భాష్యం హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**మద్దూరు, (ఫిబ్రవరి 28) :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ అండ్ మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో భాష్యం హై స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం శ్రీ శారదా హైస్కూల్లో నిర్వాహకులు బహుమతులను ప్రధానం చేశారు. 6 వ తరగతి సైన్స్ విభాగంలో ప్రథమ బహుమతి వి గోపాల్ నాయక్( రెయిన్ బో స్కూల్) , ద్వితీయ బహుమతి పి తులసి రామ్ ప్రసాద్ ( చాణక్య స్కూల్ ), గణితశాస్త్ర విభాగంలో ప్రథమ బహుమతి ఎల్ స్వాత్విక్ రెడ్డి ( భాష్యం హై స్కూల్ ) , ద్వితీయ బహుమతి ఆర్ కుషాల్ నాయక్ ( రెయిన్ బో స్కూల్ ) , 7 వ తరగతి సైన్స్ విభాగంలో ప్రథమ బహుమతి జె అక్షయ( భాష్యం హై స్కూల్) , ద్వితీయ బహుమతి పి వంశీ తేజ( భాష్యం హైస్కూల్) , గణిత శాస్త్రలో ప్రథమ బహుమతి మమత( భాష్యం హై స్కూల్), ద్వితీయ బహుమతి పి వంశీ తేజ ( భాష్యం హై స్కూల్), 8 వ తరగతి సైన్స్ విభాగంలో ప్రథమ బహుమతి ఎం అవని( భాష్యం హై స్కూల్) , ద్వితీయ బహుమతి వంశిక( కృష్ణవేణి హై స్కూల్) , గణిత శాస్త్రంలో ప్రథమ బహుమతి ఎల్ నివేదిత( భాష్యం హై స్కూల్) ద్వితీయ బహుమతి బి శ్రుతి( భాష్యం హై స్కూల్ ), 9 వ తరగతి సైన్స్ విభాగంలో ప్రథమ బహుమతి వై విష్ణువర్ధన్ గౌడ్ (శ్రీ శారదా హైస్కూల్), ద్వితీయ బహుమతి సుశాంత్ గౌడ్ (శ్రీ శారద హై స్కూల్), గణిత శాస్త్రంలో ప్రథమ బహుమతి జే నందిని (శ్రీ శారదా హై స్కూల్), ద్వితీయ బహుమతి కే వెన్నెల (శ్రీ శారద హై స్కూల్) విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. 6 నుండి 8వ తరగతి వరకు ప్రధానం చేసిన 12 బహుమతులలో భాష్యం హై స్కూల్ 8 బహుమతులు సాధించారు.

# నవ లిమిటెడ్ సేవలు నిరుద్యోగులకు వరం

**శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం అభినందనీయం**
**సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి**
**భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**
**శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేత**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**నవ లిమిటెడ్ సేవలు నిరుద్యోగులకు గొప్ప వరమని ఇనిస్టిట్యూట్లో అనేక మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం అభినందనీయమని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ జితేష్ పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడి శిక్షణ ఉపాధి తీరును అడిగి తెలుసుకోవడం జరిగింది. తాటాకులతో ఇంటికి అవసరమైన గృహ అలంకరణ వస్తువులకు మంచి డిమాండ్ ఉందని ఈ శిక్షణ ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప వరమని ఈ అవకాశం ఉపయోగించుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి.ఎస్ ఆర్ ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఇప్పటివరకు 1711 మందికి పైగా వివిధ కోర్సులు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వీరికి సింగరేణి కేటీపీఎస్ బీహెచ్ ఈఎల్ వంటి ప్రముఖ సంస్థలలోను అలాగే కిరీబ్బిబిల్డింగ్ ఎంటార్ హెరిటేజ్ మొదలైన ప్రైవేట్ సంస్థలలో కూడా ఉద్యోగ అవకాశాలు లభించాయి అని తెలిపారు. అనంతరం ఎలక్ట్రిషన్ లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు సందీప్, ముజమిళ్ మాట్లాడుతూ తమకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందని అని పేర్కొన్నారు. అనంతరం నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు ఎలక్ట్రికల్ ఆర్ అండ్ ఏసీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాలను కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, చీఫ్ లైజెన్ ఆఫసర్ కాదేరంద్ర బాబు, చీఫ్ ట్రైనర్ పి.సాంభశివరావు, సి.హెచ్ శ్రీనివాసరావు,
యు.ఎస్. ఎన్ శర్మ, రామకృష్ణ, సాయి, శ్రావణ్, శ్యామ్, అలీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బండా ప్రకాష్ ను కలిసిన ఉద్యమకారులు



**మద్దూరు, (ఫిబ్రవరి 28) :**శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ను శుక్రవారం మద్దూరు మండల బిఆర్ఎస్ ఉద్యమకారులు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జనార్ధన్, బాలచందర్, సాయిలు, శివశంకర్, ఎండి రఫీ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**-కేసముద్రం :**జిల్లావ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ సంబంధిత యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు, కేసముద్రం మండలం, రంగాపురం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీని జిల్లా కలెక్టర్ సందర్శించి,వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు త్రాగునీరు అందించుటలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమస్య పరిష్కరించాలని ఆదేశించారు,వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాకు ఆటంకం లేకుండా ఇప్పటికే సంబంధిత సిబ్బంది అందరికీ తగు ఆదేశాలు జారీ చేశామని, చిన్న చిన్న మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని, మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో మిషన్ భగీరథ, ఇతర హ్యాబిటేషన్స్ ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరును నిరంతరం పరిశీలిస్తూ ఉండాలనీ ,ప్రతిరోజు గృహాలకు, హాస్టళ్లకు షెడ్యూలు ప్రకారము మంచి నీటిని సరఫరా చేయాలని,క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రతిరోజు సమన్వయం చేసుకుంటూ ఉండాలన్నారు,కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మారెడ్డి సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యావేత్త సివి రామన్ సేవలు మరువలేనివి

**విద్యార్థులు సైంటిస్టులుగా రాణించాలి**
**సైన్స్ నిత్య జీవితంలో ముఖ్యమైన అంశంగా మారింది**
**శ్రీ రాగా స్కూల్ నిర్వాహకులు మల్లారపు**
**కవిత వరప్రసాద్ శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో**
**ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భారతీయ భౌతిక శాస్త్రవేత్త రచయిత విద్యావేత్త సివి రామన్ సేవలు మరువలేనివని శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ యాజమాన్యం నిర్వాహకులు మల్లారపు వర ప్రసాద్ మల్లారపు కవితలు పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని మేదరబస్తిలో ఉన్న శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా పాఠశాల యాజమాన్యం మల్లారపు వర ప్రసాద్ మల్లారపు కవితలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివి రామన్ నా మతం నా ఆరాధ్య దైవం సైన్స్ అన్నారనిరామన్ ఎఫెక్టు ఫలితమే ఈ జాతీయ సైన్స్ దినోత్సవం అని అన్నారు. ఎంతోమంది సైంటిస్టులు ఈ ప్రపంచానికి విలువైన విజ్ఞానం అందించారని సైన్స్ నిత్య జీవితంలో ఓ ముఖ్యమైన అంశంగా మారిందన్నారు.
ఈ నాటి విద్యార్థులే రేపటి భావి భారత సైంటిస్తులని వారు పేర్కొన్నారు. రామన్ అక్టోబరు 6-1932న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాలో జన్మించినట్లు తెలిపారు. ఆయన పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత అణు పరిశోధనా కేంద్రంలో చేరడం జరిగిందన్నారు. కల్పాక్కంలోని ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ లో పనిచేసినట్లుగా చెప్పారు. అక్కడ ఆయన ఫిజిక్స్ ఎలక్ట్రానిక్స్ ఇనుస్ట్రమెంటేషన్ గ్రూపుకు డైరక్టరుగా ఉన్నాడని పేర్కొన్నారు. కండెన్సేషన్ మేటర్ ఫిజిక్స్ పై పరిశోధనలు చేసి 1966లో ముంబై విశ్వవిద్యాలయం నుండి పి. హెచ్.డి అందుకున్నట్లు చెప్పారు. తరువాత ఆయన డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంటు ఆర్గనైజెషన్(డి.ఆర్.డి.ఒ) అడ్వాన్స్డ్ న్యూమెరికల్ రీసెర్చ్ అండ్ అనాలసిస్ గ్రూపుకు డైరక్టరుగా నియమితులైనట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీవిరమణ చేసిన తదుపరి ఆయన సత్యసాయి విశ్వవిద్యాలయంలో ఉప కులపతిగా తన సేవలందించినట్లు తెలిపారు. వెంకటరామన్ డి.ఆర్.డి.ఓ లో ప్రొఫెసర్ గా ఉన్న కాలంలో ఆయన అనేక పరిశోధనలు చేసినట్లు చెప్పారు. వాటిలో న్యూట్రాన్ల పరిక్షేపణ లాటిస్ డైనమిక్స్ పదార్థ యాంత్రిక ధర్మాలు స్పటిక రహిత స్థితి వంటివి తదితర ముఖ్యమైన పరిశోధనలు అతి పెద్ద స్థాయిలో ఉన్న తార్కిక వలయాలు, సాంకేతిక బదిలీ వంటి అంశాలలో ఉపయోగపడ్డాయని తెలిపారు. విద్యార్థులు సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని సైంటిస్టులుగా ఎదగాలన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హై స్కూల్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు సైన్స్ ఎక్సిబిట్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జాహ్నవి,రీషిత్ రాణా, నిహాల్, కార్తీక్ లు బహుమతులు గెలుచుకున్నారు. అదేవిధంగా ప్లే స్కూల్ చిన్నారుల ఫాన్సీ డ్రెస్సులు అలరించాయి. వీరలో సర్ సి వి రామన్ గా హుస్సేన్,అబ్దుల్ కలాం లా చైత్రికలు ఫాన్సీ డ్రెస్సుల్లో వచ్చారు. ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. తర్వాత యాజమాన్యం సైన్స్ ఉపాద్యాయులు సర్వేశ్వరరావు రేష్మలను బహుమతులతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాంబాబు కౌసర్ శోభా జ్యోతి రాంసింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘన ఇద్దరికి లక్ష రూపాయల జరిమానా విధింపు

**కేసముద్రం :**మహబూబాబాద్జిల్లా కేసముద్రం మండలంలోని గిర్ని తండాకు చెందిన బానోతు పద్మ అనే మహిళకు అలాగే అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళకు తహసిల్దార్ శ్రీ దామోదర్ గారు చెరో యాభై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బానోతు పద్మ, ఆంగోతు జ్యోతి లు చెరో యాభై వేల రూపాయలు (మొత్తంగా లక్ష రూపాయలు)చెల్లించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కేసముద్రం మండలం గిర్ని తండకు చెందిన బానోతు పద్మ అనే మహిళను గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో ఆమెను కేసముద్రం తహసిల్దార్ శ్రీ దామోదర్ ముందు తేదీ 23-05-2024 న బైండోవర్ చేయటం జరిగింది. అయితే సదరు బానోతు పద్మ మళ్లీ 30-08-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగింది. అలాగే కేసముద్రం మండలం అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళ కూడా గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండటంతో, ఆమెను కేసముద్రం తహసిల్దార్ శ్రీ దామోదర్ గారి ముందు తేది 29-04-2024



న బైండోవర్ చేయడం జరిగింది అయితే సదరు ఆంగోతి జ్యోతి మళ్లీ తేదీ 22-07-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడటం జరిగింది.అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బానోత్ పద్మ మరియు ఆంగోతు జ్యోతి లను కేసముద్రం తహసిల్దార్ శ్రీ దామోదర్ ముందు ఈ రోజు ప్రవేశపెట్టగా వారు, సదరు మహిళలకు చేరో యాభై వేల రూపాయల జరిమానా విధించడం తో బానోతు పద్మ మరియు ఆంగోతు జ్యోతిలు చేరోయాభై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీఐ , బిక్షపతి తెలిపారు.ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియ జేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో. ఎస్సై శ్రీమతి శీలం రాజేశ్వరి, హెడ్ కాని స్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్, నరేష్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, కిషోర్, సాయిరాం, గద్దర్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలి

**డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత**



**తొర్రూర్ :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిపో మేనేజర్ పద్మావతి కి పలు బకాయిల వివరా లతో వినతి పత్రం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభా కర్,జి.రాంచంద్రయ్య, సోమన్న లు మాట్లాడుతూ డిపో లో సుమారు 130 మందికి పైగా ఉన్నారని వీరికి 2017 నుండి పి ఆర్ సి, సవరించిన ఆర్ పి సి, ఈ. ఎల్, గ్రట్యూవిటి,టీ. ఎస్. సి ఎరియర్స్ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పే స్కేల్ కు అనుగుణంగా సుమారు లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వెంటనే చెల్లింపులు జరిగేలా చూ డాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి వెంకన్న,
కార్యదర్శిగా గూడెల్లి రామచంద్రయ్య, కోశాధికారిగా కె.వి స్వామి, ముఖ్య సలహా దారులుగా సిహెచ్ వెంకన్న, డివి స్వామి ఎన్ను కోబడ్డారు ఈ కార్యక్రమంలోఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నన్న పనేని రాజు, జి ఆర్ చంద్రయ్య, వెంకన్న, గట్టు ప్రభాకర్, దీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి నిధులు కేటాయించండి

**ఇంటి స్థలంతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలి**
**ఉచిత బస్సు ప్రయాణానికి చర్యలు చేపట్టాలి**
**పది వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**
**సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల విజ్ఞప్తి**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ టియుఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్ట్ కార్డు ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారులు విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయ కత్వం పిలుపు మేరకు పోస్ట్ కార్డ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టియుఎఫ్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ రియాజ్, బండి రాజ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలలో భాగంగా 250 చదరపు గజాల స్థలం ఇంటికట్టుబడికి 5 లక్షల రూపాయలు ఉద్యమ కారులకు పెన్షన్ రూ.25000లు గుర్తింపు కార్డులు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుండా పది వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐదు ఎకరాలలో హైదరాబాదులో ఉద్యమకారుల సంక్షేమ భవన్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ రియాజ్ ఉద్యమకారులు బండి రాజ్ గౌడ్ శ్రీను సత్యనారాయణ వేణు మురళి కనకరాజునరసయ్య వెంకటేశ్వర్లు స్వామి ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ కు గాయం..న్యూజిలాండ్ తో మ్యాచ్ లో భారత కెప్టెన్ అతడే?

చాంపియన్స్ ట్రోఫీలో సులువుగా విజయాలు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తోంది టీమ్ ఇండియా. వచ్చే ఆదివారం న్యూజిలాండ్ తో చివరి లీగ్ మ్యాచ్ లో తలపడనుంది. ఇప్పటికే మన జట్టు సెమీఫైనల్స్ కు చేరుకుంది. అటు న్యూజిలాండ్ కూడా సెమీస్ కు అర్హత సాధించింది. అయితే, ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ విన్నర్ టేబుల్ టాపర్ గా నిలుస్తుంది. తద్వారా గ్రూప్ బిలో రెండో స్థానంలోని జట్టుతో సెమీస్ ఆడుతుంది. ఈ నేపథ్యంలో చివరి లీగ్ మ్యాచ్ రెండు జట్లకూ చాలా కీలకం.కెప్టెన్ ఆడతాడా..?న్యూజిలాండ్ తో మ్యాచ్ లో ఆదివారం కెప్టెన్ రోహిత్ శర్మ బరిలో దిగే అవకాశాలు లేనట్లేనని తెలుస్తోంది. తొడ కండరాలు పట్టేయడంతో రోహిత్ ప్రాక్టీస్ కు దూరంగా ఉన్నాడు. సెమీస్ కు ముందుజాగ్రత్తగా అతడికి న్యూజిలాండ్ తో మ్యాచ్ లో విశ్రాంతి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ లేదా స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను ఆడించే చాన్సుంది.పాకిస్థాన్ తో




మ్యాచ్ లోనే రోహిత్ కు కండరాలు పట్టేశాయి. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు బంతిని ఆపేందుకు బౌండరీ వరకు పరుగెత్తిన రోహిత్ అసౌకర్యానికి గురయ్యాడు. దీంతో తాత్కాలిక కెప్టెన్ గా వైస్ కెప్టెన్ శుబ్ మన్ గిల్ బాధ్యతలు నిర్వర్తించాడు. రోహిత్ తిరిగొచ్చి కెప్టెన్సీ చేసినా.. తర్వాత రెండు రోజులు ప్రాక్టీస్ చేయలేదు. స్ట్రెంథ్, కండిషనింగ్ కోచ్, ఫిజియోథెరపిస్ట్ లతో గడిపాడు.గిల్ కే కెప్టెన్సీ..రోహిత్ గనుక ఆడకుంటే గిల్ పూర్తిస్థాయిలో కెప్టెన్సీ చేసే చాన్సుంది. చాంపియన్స్ ట్రోఫీకే గిల్ ను తొలిసారిగా వైస్ కెప్టెన్ గా నియమించారు. దీంతోనే అతడు న్యూజిలాండ్ తో మ్యాచ్ లో కెప్టెన్ గా చేసే చాన్సుంది. గిల్ ఇప్పటికే గత ఏడాది టి20 జట్టు జింబాబ్వే టూర్ లో కెప్టెన్సీ చేశాడు. తొలిసారిగా వన్డే సారథ్యమూ చేపట్టనున్నారు.పెద్ద టోర్నీల సందర్భంగా ఈ తరం స్టార్ ప్లేయర్లు జట్టుకు దూర ంగా ఉండే ప్రయత్నం చేయడం లేదు. రోహిత్ సహజంగా 100 శా తం న్యూజిలాండ్ తో మ్యాచ్ ఆడేందుకే చెప్పొచ్చు.

# ఆఫ్ఘనిస్థాన్-ఆస్ట్రేలియా మ్యాచ్‌కు వర్ష గండం! అదే జరిగితే..

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లాహోర్ వేదికగా జరగనున్న ఆఫ్ఘనిస్థాన్ వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్‌పై ప్రస్తుతం అందరి దృష్టి నెలకొంది. వర్షం పడే అవకాశం మెండుగా ఉన్న నేపథ్యంలో మ్యాచ్ రద్దైతే ఎవరికి లాభం అన్న చర్చ జరుగుతోంది. ఇంగ్లండ్‌పై విజయంతో దూకుడుమీదున్న ఆఫ్ఘనిస్థాన్ కొత్త చరిత్ర సృష్టించేందుకు పలు వ్యూహాలతో రెడీగా ఉంది. మరోవైపు, కీలక ప్లేయర్లు లేకున్నా ముఖ్యమైన మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించే టీమ్ ఆస్ట్రేలియా గేమ్ ఎలా ఉండబోతోంది అన్న ఉత్కంఠ కొనసాగుతోంది (%ూటస్త్రష్టుఅ ఎం ాబర్‌తీఖ్రీఖు జష్ట్రుఎజూఅశీఅం ౹తీశీజూష్ట్రఎ 2025).లాహోర్‌లో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. స్థానిక శాఖ ప్రకారం, అయితే, రోజు గడిచే కొద్దీ వర్షాపాతానికి అవకాశాలు తగ్గుతాయి. సోషల్ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం అక్కడ ఆకాశం మేఘావృతం అయివుంది. దీంతో, తదుపరి ఏం జరుగుతుందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి.'వన్ లాస్ట్ టైమ్' !ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ బీలో ప్రస్తుతం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పాయింట్ల




పట్టికలో టాప్‌లో ఉన్నాయి. ఒకే వేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దైతే ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్‌కు చెరో ఒక పాయింట్ దక్కుతుంది. దీంతో, ఆస్ట్రేలియా 4 పాయింట్లు, ఆఫ్ఘనిస్థాన్ మూడు పాయింట్లకు చేరుకుంటాయి. అంటే, ఆఫ్ఘనిస్థాన్ సెమీస్ బెర్త్ కోల్పోవాల్సి వస్తుందన్న మాట. ఇంగ్లండ్‌తో దక్షిణాఫ్రికా మ్యాచ్ ఓడిపోయినా సెమీస్ ఫలితంపై పెద్దగా ప్రభావం ఉందని, ఆస్ట్రేలియా సెమీస్‌లో కాలుపెట్టడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు.మ్యాచ్ జరిగితే మాత్రం ఇరు దేశాల మధ్య ఆట రసవత్తరంగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. అంచనాలేమీ లేకుండా ఆటలో దిగిన ప్రత్యర్థులను సర్‌ప్రైజ్ చేయడం ఇటీవల కాలంలో ఆఫ్ఘనిస్థాన్‌కు పరిపాటిగా మారింది. తాము ఇక ఎంత మాత్రం పసికూనలం కాదని ఇప్పటికే ఆ జట్టు పలుమార్లు రుజువు చేసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ విశ్వరూపమే చూపించింది. 177 పరుగులతో ఇబ్రహీమ్ జద్రాన్, 5 వికెట్లు తీసిన అజ్మతుల్లా ఓమర్‌జాయ్, హాషీదీ సారథ్యం వెరసి ఆఫ్ఘనిస్థాన్‌కు విజయం కట్టపెట్టాయి.

టీమిండియా భారీ విరాళం.. మనసులు గెలిచారు బాస్ఇక ఆస్ట్రేలియాలో కీలక ప్లేయర్లు మిస్సైనా కూడా కంగారూలను తక్కువగా అంచనా వేయలేకూడదేందుకు చరిత్రలో ఎన్నో ఉదంతాలు ఉన్నా యి. అయితే, కంగారుల పేస్ లైనప్ కాస్త బలహీనంగా ఉంది. మిడిల్ ఆర్డర్‌లో కూడా తడ బా టు కనిపిస్తుండటంతో ఆఫ్ఘనిస్థాన్.. తన ప్రత్య ర్థి లోటుపాట్ల ప్రయోజనం పొందేందుకు తప్పనిసరిగావిశ్లేషకుల అభిప్రాయం.

# ఎవరిదో సెమీస్ బెర్త్?

లాహోర్: చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ 'బి'లో తొలి సెమీస్ బెర్త్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆస్ట్రేలియా–అఫ్ఘానిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లో గెలిచిన జట్టు నాకౌట్‌కు వెళ్తుంది. ఆసీస్ ఖాతాలో మూడు పాయింట్లు ఉండగా.. ఇంగ్లండ్‌పై సంచలన విజయంతో అఫ్ఘాన్ రెండు పాయింట్లతో ఈ రేసులో నిలిచింది. అయితే వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే ఆసీస్ నాలుగు పాయింట్లతో ముందుకెళ్లే అవకాశముంటుంది. కానీ మూడు పాయింట్లతో నిలిచే అఫ్ఘాన్ దాదాపు నిష్క్రమించినట్టే. ఒకవేళ ఇంగ్లండ్ జట్టు దక్షిణాఫ్రికా (3 పాయింట్లు)పై అతి భారీ విజయం సాధిస్తే.. రన్‌రేట్ ప్రకారం అఫ్ఘాన్‌కు చాన్స్ ఉంటుంది. ప్రస్తుతానికైతే షాహిదీ సేన ఎనలేని ఆత్మవిశ్వాసంతో ఉంది. బుధవారం అసాధారణ ఆటతీరుతో పటిష్ఠ ఇంగ్లండ్‌కు ఓటమి రుచి చూపించింది. 200 పరుగులు కూడా కష్టమే అనుకున్న చోట జద్రాన్ వీరోచిత శతకంతో ఏకంగా 300 స్కోరు దాటగలిగింది. అదే ఊపులో ఆసీసను కూడా మట్టికరిపించాలన్న ఆశయంతో ఉన్నారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో మ్యాక్స్‌వెల్ డబుల్ సెంచరీతో ఆసీస్ టీమ్ అఫ్ఘాన్‌ను చిత్తుగా ఓడించింది.నేటి మ్యాచ్‌లో ప్రతీకారం తీర్చుకుని ఈ ఫార్మాట్‌లో కంగారూలపై తొలి విజయం అందుకోవాలనుకుంటోంది. అటు ఆసీస్ జట్టు టోర్నీలో ఒక్క మ్యాచే పూర్తిగా ఆడగా, వర్షంతో సౌతాఫ్రికా మ్యాచ్ రద్దయ్యింది. కమిన్స్, స్టార్క్, హాజెల్‌వుడ్, మార్ష్ లేకపోయినా బలంగానే కనిపిస్తోంది. ఇంగ్లండ్‌పై 352 పరుగుల ఛేదనను సునాయాసంగా పూర్తి చేయగలిగింది. పైగా వారం రోజులపాటు విశ్రాంతి లభించడంతో ఆసీస్ ప్లేయర్లు తాజాగా బరిలోకి దిగబోతున్నారు.



హెడ్, స్మిత్ బ్యాట్ ఝుళిపించాల్సి ఉంది. లబుషేన్, ఇన్‌గ్లిస, క్యారీ, మ్యాక్స్‌వెల్‌లతో మిడిలార్డర్ అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది.

# బంగారం ధరలు రోజూ ఒకేలా ఎందుకుండవు.. ఈ 5 అంశాలే ప్రధాన కారణం..

రోజు మారిపోగానే బంగారం ధర కూడా మారిపోతూ ఉంటుంది. ఒక్కోసారి ఉన్నట్టుండి ఊహించనంత ఎక్కువగా పెరిగిపోతుంది. ఎందుకిలా జరుగుతుంది.. ఏ కారణాల వల్ల గోల్డ్ రేట్లు రోజుకో విధంగా ఉంటాయి.. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి అని ఎందుకంటారు.. వీటన్నింటికి కారణం ఈ 5 అంశాలే అంటున్నారు మార్కెట్ నిపుణులు.ప్రతిరోజూ బంగారం ధరలు చెక్ చేసుకునే అలవాటు చాలామందికి ఉం టుంది. కానీ, ఇలా గోల్డ్ రేట్లు రోజుకో విధంగా ఎందు కుంటాయని ఎప్పుడైనా ఆలోచించారా.. హఠాత్తుగా



ఒక్కరోజులోనే అమాంతం ధర పైకి ఎగబాకటం.. ఇంకోరోజు తగ్గటం.. ఇలా బంగారం ధరల్లో ప్రతి రోజూ హెచ్చుతగ్గులు నమోదు కావడానికి కారణమేంటి.. మార్కెట్ పరిస్థితి ఎలా ఉన్నా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా ఇన్వెస్టర్లు ఎందుకు భావిస్తారు. ఈ 5 అంశాలే అందుకు ప్రధాన కారణం. 1. అంతర్జాతీయ బంగారం ధరలు : భారతదేశంలో బంగారం ధరలను నిర్ణయించడంలో అంతర్జాతీయ బంగారం ధరలు గణనీయమైన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే, బంగారాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ ట్రేడ్ చేస్తారు.

# ఒకడేమో దారుణశస్త్రం.. ఒకడేమో మారణశాస్త్రం.. ఇక ప్రచండ యుద్ధమే




ఒకడేమో దారుణశస్త్రం.. అడ్డొచ్చిన బౌలర్లను చితక్కొడుతూ టీమ్‌ను సింగిల్ హ్యాండ్‌తో గెలిపించే బ్యాటర్. వికెట్ల వెనుకా మెరుపు వేగంతో కదులుతూ బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టించే వికెట్ కీపర్. అక్కడితే అయిపోలేదు.. కెప్టెన్‌కు అండగా ఉంటూ టీమ్ గెలుపు కోసం వ్యూహాలు రచించే అపర మేధావి. మొత్తానికి జట్టును అంతా తానై నడిపించే సారథి. మరొకడేమో మారణశాస్త్రం.. గింగిరాలు తిరిగే బంతులతో అవతలి జట్లను ఉక్కిరిబిక్కిరి చేసే స్పిన్నర్. ఎంతటి తోపు బ్యాటర్లనైనా కన్‌ఫ్యూజ్ చేసి ఔట్ చేసే తెలివైన బౌలర్. అలాంటి ఈ ఇద్దరూ కలిస్తే.. అదీ ఒకే జట్టు తరపున ఆడితే ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఈసారి ఐపీఎల్‌లో అదే జరగబోతోంది. మరి.. ఎవరా ద్వయం? వాళ్లకు అంత బిల్డప్ అవసరమా? అనేది ఇప్పుడు చూద్దాం..చేయి చేయి కలిపి..లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని, దిగ్గజ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ కలిశారు. చేయి చేయి కలిపి బరిలోకి దిగారు. వచ్చే ఐపీఎల్ కోసం వీళ్లిద్దరూ కలసి ప్రాక్టీస్ చేశారు. కొన్నాళ్లుగా ఇతర జట్లకు ఆడుతూ వస్తున్న అశ్విన్ తిరిగి తన సొంత గూడు చెన్నై సూపర్ కింగ్స్‌కు చేరుకున్నాడు. దీంతో ఇద్దరు లెజెండ్స్ కలసి గ్రౌండ్‌లో సందడి చేశారు. చెన్నైలో జరుగుతున్న సీఎస్కే క్యాంప్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్, ఫీల్డింగ్ డ్రిల్స్, బౌలింగ్ సాధన చేస్తూ దర్శనమిచ్చారు.పాత రోజుల్ని గుర్తుకుతెస్తూ..సాధారణంగా ధోని ఉంటేనే సీఎస్కేను ప్రత్యర్థులు ఆపలేరు. అలాంటిది కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, అశ్విన్ లాంటి తురుపుముక్కలు అతడికి తోడుగా ఉంటే ఇంక కప్పు కొట్టకుండా అడ్డుకోవడం కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పాత దోస్తులు మళ్లీ కలుసుకోవడం, మళ్లీ ఎల్లో జెర్సీ వేసుకోనుండటం చాలా ఎగ్జయిటింగ్‌గా ఉందని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. వీళ్ల జోరును ఆపడం ఎవరి తరం? అని క్వశ్చన్ చేస్తున్నారు. పాత రోజులు గుర్తుకొస్తున్నాయని.. ధోని–అశ్విన్–జడేజా త్రయాన్ని గ్రౌండ్‌లో చూసేందుకు వెయిట్ చేయలేకపోతున్నామని కామెంట్స్ చేస్తున్నారు.

# స్టన్నింగ్ యార్కర్.. బుమ్రాను గుర్తుచేసిన ఆసీస్ పేసర్

చాంపియన్స్ ట్రోఫీ–2025లో ఆస్ట్రేలియా–ఆఫ్ఘానిస్థాన్ మధ్య ఆసక్తికర పోరు జరుగుతోంది. సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసే మ్యాచ్‌కు గడాఫీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన టీమ్ నాకౌట్ చేరే అవకాశం ఉండటంతో రెండు జట్లు ఢీ అంటే ఢీ అంటూ తలపడుతున్నాయి. తగ్గేదేలే అంటూ ఫైట్ చేస్తున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన ఆఫ్ఘాన్ తొలుత బ్యాటింగ్ చేయాలని డిసైడ్ అయింది. అయితే ఆరంభంలోనే ఆ టీమ్‌కు గట్టి షాక్ తగిలింది. కంగారూ యంగ్ పేసర్ స్పెన్సర్ జాన్సర్ కళ్లుచెదిరే యార్కర్‌తో ఆఫ్ఘాన్ ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ (0)ను వెనక్కి పంపించాడు.బిత్తరపోయాడుజినమ్మశక్యం కాని యార్కర్‌తో గుర్బాజ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు స్పెన్సర్ జాన్సన్. అతడు వేసిన బంతి గాల్లో స్వింగ్ అవుతూ సరిగ్గా వికెట్లకు ముందు బ్లాక్ హోల్‌లో ల్యాండ్ అయింది. డిఫెన్స్ చేయడానికి కూడా వీలు లేకుండా నేరుగా ల్యాండ్ అవగానే వికెట్లను చెల్లాచెదురు చేసింది. బంతి గాల్లో దిశను మార్చుకొని రావడం, బ్యాట్ కిందకు తీసుకురావడంలో గుర్బాజ్ ఆలస్యం చేయడంతో పడిన వెంటనే వికెట్లను గిరాటేసింది. దీంతో అసలు ఏం జరిగిందో తెలియక ఆఫ్ఘాన్ ఓపెనర్ బిత్తరపోయాడు. ఇదేం బంతి రా నాయనా అంటూ విచిత్రమైన ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. ఈ డెలివరీ చూసిన నెటిజన్స్.. బుమ్రాను జాన్సన్ గుర్తుచేశాడని అంటున్నారు. అతడిలాగే స్టన్నింగ్ యార్కర్ వేశాడని చెబుతున్నారు. అయితే ఆసీస్ ఫ్యాన్స్ మాత్రం ఈ బాల్ స్టార్క్ వేసే డెలివరీ అని.. సీనియర్ బౌలర్‌ను జాన్సన్ గుర్తుచేశాడని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ప్రస్తుతం ఆఫ్ఘాన్ 27 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులతో ఉంది. సెదీఖుల్లా అతల్ (69 నాటౌట్), హష్మతుల్లా షాహిదీ (10 నాటౌట్) క్రీజులో ఉన్నారు.



# కివీస్‌తో మ్యాచ్‌కు రోహిత్ దూరం.. టెన్షన్ వద్దు.. రీజన్ వేరే ఉంది




చాంపియన్స్ ట్రోఫీలో బుల్లెట్ పేస్‌తో దూసుకెళ్తోంది టీమిండియా. ఎదురొచ్చిన ప్రత్యర్థిని బుల్డోజర్‌లా తొక్కుకుంటూ వెళ్తోంది. కప్పు కొట్టడమే ధ్యేయంగా తగ్గేదేలే అంటోంది భారత్. రప్పా రప్పా అం టూ అపోజిషన్ టీమ్స్‌ను ఓ పట్టు పడుతోంది. తొలుత బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన రోహిత్ సేన.. మలి మ్యాచ్‌లో దాయాది పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. చివరి లీగ్ మ్యాచ్‌కు సిద్ధమవుతోంది మెన్ ఇన్ బ్లూ. సెమీఫైనల్స్‌కు ముందు జరిగే ఈ మ్యాచ్‌లో సారథి రోహిత్ శర్మ ఆడటం లేదని తెలుస్తోంది. అసలు హిట్‌మ్యాన్ ఎందుకు బరిలోకి దిగడం లేదు? అతడి స్థానంలో ఎవర్ని ఆడిస్తారు? అనేది ఇప్పుడు చూద్దాం..రీప్లేస్‌మెంట్ ఎవరు..తొడ కండరాల నొప్పితో బాధపడుతున్న రోహిత్ శర్మ న్యూజిలాండ్‌తో పోరులో రెస్ట్ తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుధవారం టీమ్ మొత్తం ప్రాక్టీస్ చేయగా.. రోహిత్ మాత్రం నెట్స్‌కు రాలేదు. ఫిజియోథెరపిస్ట్, స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్‌తో కలసి కనిపించాడు. మున్ముందు సెమీస్, ఫైనల్స్ లాంటి కీలక మ్యాచులు ఉన్న నేపథ్యంలో విశ్రాంతి తీసుకోవాలని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడట. అతడికి రెస్ట్ ఇస్తే తిరిగి డబుల్ ఎనర్జీతో గ్రౌండ్‌లోకి అడుగు పెడతాడని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందని తెలిసింది. రోహిత్ స్థానంలో పించ్ హిట్టర్ రిషబ్ పంత్‌ను రీప్లేస్ చేస్తారని సమాచారం. పంత్‌ను కాదనుకుంటే స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను కూడా ఆడించే అవకాశాలు ఉన్నట్లు వినిపిస్తోంది.గెలవాల్సిందే..సండే ఫైట్‌లో కివీస్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు రెడీ అవుతోంది భారత్. ఆల్రెడీ సెమీస్‌కు క్వాలిఫై అయినందున ఈ మ్యాచ్ రిజల్ట్‌తో రెండు జట్లకు పెద్దగా ఒరిగేదేమీ లేదు. కానీ నాకౌట్ ఫైట్‌కు మరింత ఆత్మవిశ్వాసంతో వెళ్లడం, జట్టులోని బలహీనతలను అధిగమించడం, టీమ్ కాంబినేషన్‌పై మరింత క్లారిటీ కోసం ఈ మ్యాచ్‌ను వినియోగించుకోవాలని చూస్తున్నాయి భారత్–కివీస్.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సముద్ర తీరంలో ఓ ఊరు.. అక్కడేం జరిగింది



జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా 'కింగ్స్టన్' తొలి భారతీయ సీ అడ్వెంచర్ ఫాంటసీ సినిమాగా 'కింగ్స్టన్' తెరకెక్కింది. కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించారు. జీవీ ప్రకాష్ కుమార్ స్వయంగా నిర్మించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తీసుకొస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో మార్చి 7న సినిమా థియేటర్లలోకి రానుంది. తాజాగా తెలుగు ట్రైలర్ విడుదల చేశారు.అనగనగా ఓ ఊరు... అది సముద్ర తీరంలో ఉంది. ఆ ఊరిలో ఏదో ఉందని, ఇంకేదో జరుగుతోందని ప్రచారం జరుగుతోంది. 'ఒకరి అత్యాశ ఈ ఊరిని నాశనం చేసింది. మళ్ళీ నువ్వు ఆ తప్పు చేయకు' అని ఎందుకు ఒకరు చెప్పారు... సముద్రంలోకి హీరో ఎందుకు వెళ్ళాడు? ఆ తర్వాత 'ఒడ్డున ఎవరి కోసమో చావడం కంటే ఇక్కడ ఊరి కోసం చావాలి' అని హీరో ఎందుకు చెప్పాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

సముద్రంలోకి హీరో వెళ్ళినప్పుడు అతని దగ్గరకు వచ్చిన దెయ్యాల కథ ఏమిటి? అనేది ఆసక్తికరం. సముద్రంలో సాహసాలను, దెయ్యాలను, ఫాంటసీని కలగలిపి ఒక రకమైన ఉద్వేగాన్ని కలిగించే విధంగా ఈ సినిమా ఉంటుందనే భావాన్ని కలిగించేలా ట్రైలర్ ఉంది. జీవీ ప్రకాష్ కుమార్ సరసన దివ్యభారతి హీరోయిన్ రోల్ చేసిన ఈ సినిమాలో చేతన్, అళగన్ పెరుమాళ్, ఎలాంగో కుమార్ వేల్, రాజేష్ బాలాచంద్రన్, అరుణాచలేశ్వరన్ ఇతర ప్రధాన తారాగణం. సినిమాటోగ్రఫీ: గోకుల్ బినోయ్, మ్యూజిక్: జీవి ప్రకాష్ కుమార్, నిర్మాణ సంస్థలు: ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్.


# పట్టు సడలిన 'సుళల్ - సీజన్ - 2'




ఓటీటీల్లో సీజన్స్ సైతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వాటిలో తమిళంలో తెరకెక్కిన 'సుళల్- ద వర్టెక్స్' సీజన్ 1లో జనాన్ని భలేగా మురిపించింది. 2022లో ఎనిమిది ఎపిసోడ్స్ లో అలరించిన 'సుళల్' ఇప్పుడు మరో ఎనిమిది ఎపిసోడ్స్ తో ఫిబ్రవరి 28న జనం ముందు నిలచింది. ఎప్పటిలాగే పలు భారతీయ భాషల్లో ఈ సిరీస్ ను వీక్షించే వీలుంది. అప్పుడు ఇప్పుడు ఈ వెబ్ సిరీస్ కు అమేజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నిలచింది. పుష్కర్-గాయత్రి తమ రచనతో క్రియేట్ చేసిన ఈ క్రైమ్ థ్రిల్లర్ బ్రమ్మ.జి (%దీథ్మిఎమ్ఞ +%), అనుచరణ్ మురుగైయన్ దర్శకత్వంలో రూపొందింది.సంబలూర్ అనే గ్రామవాసులు ఏడాదికి ఓ సారి పది రోజుల పాటు అంకాళమ్మ ఉత్సవాలు నిర్వహిస్తూంటారు. ఆ ఉత్సవాల పదిరోజుల్లోనే కథ సాగేలా సీజన్ 1 రూపొందింది. మూడేళ్ళ క్రితం జనం ముందు నిలచిన 'సుళల్' విశేషాదరణ చూరగొంది. అందువల్ల ఇప్పుడు సీజన్ 2ను కూడా వీక్షకులు బాగానే ఆదరిస్తున్నారు. తన చెల్లెలి జీవితం నాశనం చేసిన వాడిని ఇన్ స్పెక్టర్ చక్రవర్తి రివాల్వర్ తీసుకొని నందిని అంతం చేస్తుంది. ఆమెను అరెస్ట్ చేయడంతో సీజన్ 1లోని చివరి భాగం ముగుస్తుంది.సీజన్ 2 మొదటి భాగంలోనే కాళీపట్నం సెంట్రల్ జైలులో నందిని (ఐశ్వర్య రాజేశ్) జీవనంతో మొదలవుతుంది. ఆమెను ఎలాగైనా బయటకు తీసుకురావాలని చక్రవర్తి (కదిర్) ఆశిస్తూంటాడు. తన చెల్లిని నాశనం చేసిన వాడిని ఆమె చంపడంలో తప్పు లేదన్నది అతని భావన. చక్రవర్తిని కన్నతండ్రిలా చూసుకొనే లాయర్ చెల్లప్ప (లాల్) తాను నందిని తరపున వాదించి, ఆమెను ఎలాగైనా బయటకు తీసుకు వస్తానని చెబుతాడు. ఆశ్చర్యంగా చెల్లప్ప హత్యకు గురవుతాడు. ముత్తు అనే ఆమె దగ్గర హత్యాయుధం లభించడంతో చక్రవర్తి, మరికొందరు పోలీసులతో ఆమెను అరెస్ట్ చేస్తాడు. అయితే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఏడు మంది అమ్మాయిలు చెల్లప్పను నేను చంపానంటే కాదు నేను చంపానంటూ వస్తారు. మరి ఇంతకూ చెల్లప్పను చంపింది ఎవరు? వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిదిమంది అమ్మాయిలకు, చెల్లప్ప హత్యకు సంబంధమేంటన్నదే మిగిలిన కథ.సీజన్ 1లో లాగే, సీజన్ 2లో ఆరంభం నుంచీ 'సుళల్' ఆకట్టుకుంటూ సాగింది. అయితే మొదటి నాలుడు ఎపిసోడ్స్ ఎంతో రంజుగా సాగడంతో స్పీడుగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఆ తరువాతి ఎపిసోడ్స్ చూసేవారి సహనాన్ని పరీక్షించేలా రూపొందాయి. దర్శకులు బ్రమ్మ, అనుచరణ్ టేకింగ్ కు వంక పెట్టలేం కానీ, చివరి నాలుగు ఎపిసోడ్స్ లో కథనం మరీ పేలవంగా ఉండడంతో నత్తనడకలా అనిపిస్తుంది. అంతేకాదు పలు సన్నివేశాల్లో పలు లూప్ హోల్స్ కనిపిస్తూంటాయి.

# మార్చిలో ఓటీటీ లవర్స్ కు పండగే.. టాప్ తెలుగు మూవీస్ అన్నీ ఈనెలలోనే..!

ప్రస్తుతం ఓటీటీ, వెబ్ సిరీస్ ల జోరు కొనసాగుతోంది. ఎప్పటిలాగే ఈ వారంలో కూడా రిలీజ్ అయ్యే సినిమాల కోసం మూవీ లవర్స్ ఎదురుచూస్తూ ఉన్నారు. మరి ఈ మార్చిలో రానున్న బ్లాక్ బస్టర్ తెలుగు సినిమాలపై ఓ లుక్కేయండి.
బ్లాక్ బస్టర్ పొంగల్..విక్టరీ వెంకటేష్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ "సంక్రాంతికి వస్తున్నాం" మార్చి 1న ఓటీటీలో రిలీజ్ కానుంది. ఈ మూవీ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. విశేషం ఏంటంటే.. అదే రోజు సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు టెలివిజన్?లోనూ ఈ మూవీ ప్రసారం కానుంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు పైగా కలెక్ట్ చేసి వెంకటేష్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో వెంకటేష్ సరసన ఐశ్వర్య రాజేష్ మరియు మీనాక్షి చౌదరి నటించారు.బుజ్జితల్లి వచ్చేది ఆరోజే..యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, డాన్సింగ్





క్వీన్ సాయి పల్లవి కాంబోలో వచ్చిన చిత్రం తండేల్. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం నమోదు చేసుకుంది. అయితే ఈ మూవీ ఓటీటీ రిలీజ్ పై అధికారిక ప్రకటన రాలేదు. కానీ మార్చి 7న ఓటీటీ రిలీజ్ అంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కు తీసుకొస్తామని ఇటీవల నెట్?ఫ్లిక్స్ వెల్లడించింది. ఇక తండేల్ శాటిలైట్ రైట్స్ హక్కులను జీ తెలుగు ఛానెల్ సొంతం చేసుకుంది.'లైలా' రిలీజ్..విశ్వక్ సేన్, ఆకాంక్ష శర్మ జంటగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించిన చిత్రం 'లైలా'. వాలంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న సినిమా రిలీజైంది. అయితే నెగిటివ్ టాక్ తెచ్చుకుని ఫ్లాఫ్ గా నిలిచింది. ఈ సినిమా ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి రానుంది. త్వరలో లైలా ఓటీటీ ప్రీమియర్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది.మజాకా' ఓటీటీ:టాలీవుడ్ యంగ్ యాక్టర్ సందీప్ కిషన్ 'మజాకా' మూవీ శివరాత్రి ఫిబ్రవరి 26న సందర్భంగా రిలీజై బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలించింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్?ఫామ్ జీ5 సొంతం చేసుకుంది. ఈ మూవీ మార్చి లాస్ట్ వీక్ లో ఓటీటీలోకి వచ్చే అవకాశం ఉంది.బ్రహ్మాజీ 'బాపు' :బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'బాపు'. ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ పోషించారు.

# దిల్ రాజుతో బన్నీ మూవీ అదేనా




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడదీయరాని బంధం ఉంది. తొలి చిత్రం 'గంగోత్రి' తర్వాత అల్లు అర్జున్ తో 'ఆర్య' మూవీని నిర్మించి మంచి విజయాన్ని కట్టబెట్టాడు దిల్ రాజు. ఆ తర్వాత దిల్ రాజు బ్యానర్ లో 'పరుగు, ఎవడు, డి.జె. దువ్వాడ జగన్నాథమ్' చిత్రాలను బన్నీ చేశాడు. అప్పట్లోనే అల్లు అర్జున్ హీరోగా 'ఐకాన్ : కనబడుట లేదు' అనే సినిమా నిర్మించబోతున్నట్టు దిల్ రాజు ప్రకటించాడు. దానిని శ్రీరామ్ వేణు డైరెక్ట్ చేస్తారనీ అన్నారు. కానీ ఎందుకో అది మాత్రం పట్టాలెక్కలేదు. ఇటీవల విడుదలైన 'పుష్ప-2' బన్నీ ఇమేజ్ అమాంతంగా పెరిగిపోయింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ రూ. 1871 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. అల్లు అర్జున్ తదుపరి చిత్రాలపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే... తాజాగా అల్లు అర్జున్... దిల్ రాజు బ్యానర్ లో సినిమా చేయడానికి పచ్చజెండా ఊపాడని తెలుస్తోంది. ఇది 'ఐకాన్' మూవీనేనా... లేకపోతే వేరే కథను తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అసలు ఇప్పుడున్న కమిట్ మెంట్స్ మధ్యలో దిల్ రాజుకు బన్నీ డేట్స్ ఇవ్వడమే పెద్ద విషయం అనీ అంటున్నారు. ఈ యేడాది దిల్ రాజు నిర్మించిన రెండు సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' విడుదల కాగా, మొదటి సినిమా నిర్మాతగా దిల్ రాజుకు చుక్కలు చూపించింది. రెండో సినిమా ఘన విజయం సాధించి, దిల్ రాజు ప్రొడక్షన్ హౌస్ కు కొత్త ఊపిరిలూదింది. ఇలాంటి పరిస్థితుల్లో అల్లు అర్జున్... దిల్ రాజుకు డేట్స్ ఇవ్వడమంటే గ్రేట్ అని సినిమా వర్గాలు చెప్పుకుంటున్నాయి.ఇదిలా ఉంటే... 'పుష్ప-2' రేంజ్ మామూలుగా లేదనే విషయం మరోసారి ప్రూవ్ అయ్యింది. అమెరికన్ పాపులర్ షో 'ఎన్.బి.ఎ.' గేమ్ లో ఛీర్ లీడర్స్ ఏకంగా 'పుష్ప -2'లోని వస్తున్నాయ్ పీలింగ్స్ పాటకు స్టెప్పులేసి అలరించారు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. ఇండియన్ సినిమా ఒకటి గ్లోబల్ స్టేజ్ లో ఏ పొజిషన్ కు చేరుకుందో చెప్పడనికి ఇదో గొప్ప ఉదాహరణ. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేసినా... అది సంచలనం అవుతుందనడంలో లేదు.

# మా జీవితానికి అద్భుతమైన బహుమతి



హీరోయిన్ కియారా అద్వాణీ నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫోటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని ఇన్‌స్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు.'షేర్షా' సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అద్వాణీ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# ఎట్టకేలకు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ ఎంట్రీ సినిమా థియేటర్లు




ప్రముఖ బాలీవుడ్ దర్శక నిర్మాత అనురాగ్ కశ్యప్ మంచి నటుడు కూడా ఉన్నాడు. చాలా చిత్రాలలో అతిథి పాత్రలు చేసిన అనురాగ్ అడపాదడపా కీలక పాత్రలను సైతం హిందీ చిత్రాలలో చేశాడు. అంతేకాదు... ఆరేడేళ్ళ క్రితమే తమిళ చిత్రసీమలోకి 'ఇమైక్కా నోడిగల్'తో ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత 'లియో' అతిథి పాత్రలో మెరిసిన అనురాగ్ కశ్యప్ 'మహారాజ, విడుదలై -2' చిత్రాలలో కీలక పాత్రలు పోషించాడు. విశేషం ఏమంటే గత యేడాది మలయాళంలోనూ 'రైఫిల్ క్లబ్' అనే మూవీతో మల్లూవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చాడు అనురాగ్. అయితే... ఈయన టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వడానికి మాత్రం చాలాకాలం పట్టిందనే చెప్పాలి. తాజాగా అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న 'డకాయిట్' మూవీలో ఓ పాత్రను అనురాగ్ కశ్యప్ పోషిస్తున్నాడు.సినిమా థియేటర్లుఅడివి శేష్ నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్'. ఇందులో తొలుత శ్రుతీహాసన్ హీరోయిన్ గా ఎంపిక చేసినా... ఇప్పుడు ఆ స్థానంలోకి మృణాల్ ఠాకూర్ వచ్చింది. ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తోంది.

# మేడమ్ మీ నడుము చాలా బాగుంది



సోషల్ మీడియా వచ్చిన తరువాత ప్రపంచమే మన చేతిలో ఉన్నట్లుగా ఉంది పరిస్థితి. ఎక్కడ ఏం జరిగిన కూడా క్షణంలోనే సోషల్ మీడియా ద్వారా ప్రపంచం మొత్తం తెలిసిపోతుంది. అయితే సోషల్ మీడియా వల్ల కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి. సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఎక్కడ నుంచి అయిన ఎవరి పైనైనా విమర్శలు చేయవచ్చు. ముఖ్యంగా సెలబ్రిటీలు అయితే సోషల్ మీడియా ద్వారా చాలా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత అభిమానులకు, సినీ తారలకు మధ్య దూరం తగ్గిపోయింది. నేరుగా తమ అభిమాన సినీ తారలతో మాట్లాడే అవకాశం సోషల్ మీడియా కల్పిస్తోంది.దీంతో సెలబ్రిటీలను తమకు నచ్చిన ప్రశ్నలు అడిగేస్తున్నారు.సరిగ్గా ఇలాంటి పరిస్థితే హీరోయిన్ అనన్య నాగళ్లకు ఎదురైంది. మల్లేశం సినిమాతో అనన్య నాగళ్ల తెలుగు తెరకు పరిచయమయ్యింది. ఆ తర్వాత ప్లే బ్యాక్ (2021), వకీల్ సాబ్ (2021) సినిమాల్లో నటించింది. 2019లో సైమా ఉత్తమ మహిళా నటిగా ఎంపికైంది.ఆమె షాదీ అనే షార్ట్ ఫిల్మ్ లో నటించినందుకు గాను ఉత్తమ నటిగా సైమా అవార్డు అందుకుంది.ఈ ఏడేది పొట్టేల్, తంత్ర వంటి సినిమాలతో సందడి చేసింది.అనన్య నాగళ్ల సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861